# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 28, డిసెంబర్ 2025 | 16 పేజీలు






## గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలకపాత్ర వహించాలి

**మంత్రి శ్రీధర్‌బాబు**

రామగిరి, ప్రభాతవార్త:
గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలకపాత్ర వహించాలని అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.

2 లో..



# అభివృద్ధి పనులు.. వేగంగా పూర్తి చేయాలి

**మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష**

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగుల, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:
జగిత్యాజిల్లా ధర్మపురి, జగిత్యాల మరియు రాయికల్ మున్సిపాలిటీ పరిధుల్లో పలు పథకాలపై జరుగుతున్న అభివృద్ధి పనులపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ లతో కలిసి శనివారం కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూధర్మపురి మున్సిపాలిటీతో పాటు మిగతా రెండు మున్సిపాలిటీ పరిధుల్లో జరుగుతున్న పలు ప్రభుత్వ పథకాల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి త్వరగా పనులు పూర్తిచేయాలని తెలిపారు. సంబంధిత అధికారులు ధర్మపురి,

2 లో..



## ఉపాధి చట్టం.. ఉరికి చుట్టం..

2 లో..

# ఇప్పుడు కూలీల కష్టం!

**ఏటేటా పని దినాల కుదింపు..**

**పట్టణాల్లో పనులు రద్దు..**

**కూలీల పొట్ట కొట్టే ప్రయత్నం**

**పథకం పేరు మార్పు20 ఏండ్లలో ఎన్నో మార్పులు**

ప్రభాతవార్త, కోనరావుపేట
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఒకప్పుడు గ్రామీణ పేదలకు కొండంత అండగా ఉం డేది 2004లో కేంద్రంలో వామపక్షాల మద్దతుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంపై పీడిత ప్రజల పక్షాన ఒత్తిడి తెచ్చి2006లో ఈ చట్టాన్ని సాధించుకున్నారు. ఆకలితో ఏ ఒక్క పేదవాడు పస్తులు ఉండకూడదన్న లక్ష్యంతో, దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో పని కల్పించాలని, లేదంటే నిరుద్యోగ భృతి చెల్లించాలని చట్టం చెబుతోంది. కాని నేడు పాలకులు ఈ చట్టాన్ని క్రమంగా నిర్వీర్యం చేస్తున్నారు. 2014లో కేం ద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధి చట్టం అనేక ఆటుపోట్లకు గురైంది. నిధుల కేటాయింపులో కోతలు విరిస్తూ యంత్రాలను ప్రవేశపెట్టారు.



2 లో..

# 2025లో తగ్గిన నేరాలు

**22శాతం పెరిగిన ఆస్తి నష్టం రికవరీ**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్సరంలో ఆర్థిక లాభం కోసం చేసిన హత్యలు, దోపిడీలు, పగలు రాత్రి సమయాలలో గృహాలలో జరిగే దొంగతనాలు, అల్లర్లు, అత్యాచారం, మోసం, హత్యాయత్నం వంటి ప్రధాన నేరాలు 2024తో పోల్చితే తగ్గాయని, ఇది మెరుగైన నివారణాత్మక పోలీసింగ్, అధిక నిఘా చర్యలు, అలాగే వివిధ శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా సాధ్యమైందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ తెలిపారు. 2025 అన్యువల్ రిపోర్టును సిపి వివరించారు. 2024తో పోల్చుకుంటే 2025లో ఆస్తి నష్టం యొక్క రికవరీ 22 శాతం పెరిగిందని తెలిపారు. సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థ, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, పటిష్టమైన నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ వల్ల ఇది సాధ్యమైందన్నారు.
ప్రధానంగా చెన్నూర్‌లోని ఎస్బీఐ బ్రాంచ్ 2లో ఒక భారీ ఆర్థిక

## అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

జగిత్యాల మరియు రాయికల్ మున్సిపాలిటీల పరిధిలో జరుగుతున్న పనుల గురించి వివరించగారానున్న వేసవి కాలం లోపు పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పూర్తి చేసిన పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. జగిత్యాల శాసనసభ్యులు మాట్లాడుతూజగిత్యాల నియోజకవర్గం లో జగిత్యాల మున్సిపాలిటీ మరియు రాయికల్ మున్సిపాలిటీ లు ఉన్నందున వలు ప్రభుత్వ పథకాల క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకోవాలని అధికారులను కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఅమృత్ 2.0, స్వచ్ఛ భారత్ మిషన్, నగరాభివృద్ధి, యు.ఐ.డి.ఎఫ్, టి.యు.ఎఫ్.ఐ.డి.సిప్రభుత్వ పథకాల ద్వారా పలు రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సకాలంలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, సంబంధిత మున్సిపల్ కమిషనర్ లు, డి.ఈ.ఈ లు, ఏ.ఈ.ఈ లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి చట్టం.. ఊరికి చుట్టం.. ఇప్పుడు కూలీల కష్టం!

(మొదటి పేజీ తరువాయి..)

తాజాగా ఈపథకం పేరును ఖివిబిజిఖి రాంజీగా" మారుస్తూ, చట్టబద్ధతను తగ్గించి కేవలం ఒక పథకంగా పరిమితం చేసే కుట్ర జరుగుతోంది. గతంలో 90శాతం నిధులు కేంద్రం ఇస్తే, ఇప్పుడు రాష్ట్రాల వాటాను 40శాతంకి పెంచారు. దివాలా తీసిన రా ష్ట్రాల ఆర్థిక స్థితికి అది గుదిబండఖిగా మారింది. దీంతో రాష్ట్రాలేచేతులెత్తేసేలా చేసి, పథకాన్ని పూర్తిగా రద్దు చేయడమే కేంద్రం లక్ష్యంగా కనిపిస్తోంది. చట్టం అమలులో అధికారుల కొరత తీవ్రంగా వేధిస్తోంది కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. మరోవైపు కూలీల సంఖ్యను తగ్గించేందుకు ప్రభుత్వం ఖిఈ కేవైసీ నిబంధనను తెచ్చింది. మండలం లో 4500మంది కూలీలు ఉండ గా, కేవలం 95.91!! మాత్ర మే ఆధార్ సీడింగ్ పూర్తి చేసుకున్నారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు ఈకేవైసీ చేసుకోలేకపోయారు. వీరి పేర్లను జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మరోవైపు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 2026 నుండి కొత్త జాబ్ కార్డుల జారీని నిలిపివేసింది. వివాహమై కొత్తగా ఏర్పడిన కుటుంబాలకు ఇది పెద్ద దెబ్బ. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పని దినాల్లో భారీ కోత విధించారు. 202425లో ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు గత సంవత్సరం కంటే ఇప్పుడు పని దినాలు కూలీల వేతనాలు తగ్గాయి కొత్త చట్టంతో కూలీలకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేద కూలీలకు ప్రభుత్వం పని కల్పించకుటుంబం నడవడం కష్టంగా మారుతుందని వెంటనే ఉపాధి హామీ చట్టాన్ని కూలీలకుఅనుసంధానంగా మార్చాలని కూలి రేట్లు కూడా పెంచాలని మండల ఉపాధి హామీ కూలీలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## 2025లో తగ్గిన నేరాలు...

(మొదటి పేజీ తరువాయి..)

మోసపు కేసు నమోదు అయిందని, ఈ కేసులో నగదు దుర్వినియోగం, ఎస్బీఐ బంగారు రుణ ఖాతాదారుల బంగారం దోపిడీ జరిగిందని తెలిపారు ఈ కేసులో మొత్తం 47 మంది నిందితులు ఉండగా, 13 మందిని అరెస్ట్!! చేయగా, 34 మందికి సెక్షన్ 35(3) ప్రకారం నోటీసులు జారీ చేయబడ్డాయని తెలిపారు. అదేవిధంగా రామగుండం పోలీసుల ముందు సీనియర్ మావోయిస్టు నాయకులు ఆత్రం లచ్చన్న, చౌదరి అంకుభాయి అలియాస్ అనితక్క లొంగిపోయారని తెలిపారు.

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఈ చలాన్ కింద 7,50,589 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఈ కేసులలో మొత్తం రూ. 22,89,96,145 విధించబడిందని తెలిపారు. 17,530 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, ఈ కేసులలో 11,125 మందికి రూ.1,71,91,390 జరిమానా విధించినట్లు, 32 కేసులలో 32మందికి జైలు శిక్ష పడిందని తెలిపారు. 763 రోడ్డు ప్రమాదాల సులు నమోదు అయ్యాయని తెలిపారు. 208 గ్యాంబ్లింగ్ సులు నమోదు య్యాయని, 1226 మందిపై సు నమోదు చేసినట్లు వారి వద్ద నుంచి రూ.29,66,885 నగదు సిజ్ చేయడం జరిగిందన్నారు. గుడుంబాకు సంబంధించి 309 సులు 325 మందిపై నమోదు చేయడం జరిగిందని, వారి వద్ద చి రూ.63,94,92.50 విలువజేసే 2019 లీటర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తుండగా 275 సులు 463 మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని, వారి వద్ద నుండి 288 వాహనాల ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు, దాని విలువ రూ.34,39,700 ఉంటుందని తెలిపారు. 17 నకిలీ విత్తనాల సుల్లో 55 మందిపై నమోదు చేయడం జరిగిందని, 1,353జీల సీడ్స్ !! స్వాధీనం చేసుకున్నట్లు, దీని విలువ రూ.33,66,222 రూపాయలుంటుందని తెలిపారు. 107 మందిపై హిస్టరీ షీట్స్ !!, 42 మందిపై రౌడీ షీట్స్ !!, 65 మందిపై సస్పెక్ట్!! షీట్స్ !! ఓపెన్ చేసినట్లు తెలిపారు. గంజాయికి సంబంధించి 116 సులు నమోదు కాగా, 260.18 కిలోల గంజాయి, 37 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నట్లు, దీని విలువ 1,25,17,728 ఉంటుందని తెలిపారు. ఇందులో 318 మంది నిందితులను అరెస్ట్!! చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పలు వివరాలను వెల్లడించారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పశుసంవర్ధక రంగం కీలకం

### రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక రంగం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పశుసంవర్ధక రంగం చాలా కీలకమని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం నక్కల పేట గ్రామంలో పశు వైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు,మేకల నట్టల నివారణ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేయగా,మంత్రి లక్ష్మణ్ కుమార్ హజరై ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పశుసంవర్ధక రంగ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, సుమారు 2 కోట్లకు పైగా గొర్రెలు,మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల ప్రభుత్వం ప్రారంభించిందని, ఈనెల చివరి వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో 1.8 లక్షల గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. నట్టల నివారణ మందులతో వీటి ఆరోగ్యం మెరుగవడమే కాకుండా బరువు సైతం పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ప్రకాష్, గ్రామ సర్పంచ్ నల్ల మల్లవ్వ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరేష్, పశు వైద్యాధికారులు వేణుగోపాల్, సుప్రియ,తిరుపతి, రవీందర్, హేమలత, రాజేందర్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలకపాత్ర వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

శనివారం రామగిరి మండలం జల్లారం గ్రామ సర్పంచ్గా నూతనంగా ఎన్నికైన తాండ్ర యమునా శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి హైదరాబాదులోని సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులే నేడు నూతన సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రతి సర్పంచ్ తమ వంతుగా కీలకపాత్ర వహించి అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గాదవేన రమేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోనేటి సత్యనారాయణ రామగిరి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుంజపడుగు అరుణ్ కుమార్, సీనియర్ కార్యకర్త చిగురు నరసయ్య ,కట్ట శ్యామ్, గట్టు సునీల్ గౌడ్, జూల సాగర్ ,చింతల శివ, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ బోర్డులో అందరికి న్యాయం చేయండి

### మెడికల్ బోర్డుని మరోసారి నిర్వహించి అందరిని అన్ఫిట్ చేయాలి

### డైరెక్టర్ ఫా గౌతమ్ పొట్రు కలిసిన మాజీ మంత్రి హరీష్ రావు

కొత్తగూడెం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో డైరెక్టర్ (పా)ని మాజీ మంత్రి హరీష్ రావు కలిసి మాట్లాడారు. సింగరేణిలో నవంబర్ నెల 24,25న జరిగిన మెడికల్ బోర్డు మరోసారి నిర్వహించాలని, మారు పేర్ల సమస్యను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరడం జరిగింది. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ... ఎప్పుడో1998లో బంద్ పెట్టిన తండ్రి కొడుకుల ఉద్యోగాలను 2018 నుండి కేసీఆర్ గారు కారుణ్య నియామకాల పేరుతో తండ్రుల ఉద్యోగాలు పిల్లలకి దాదాపు 15000 ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. కానీ రెండు సంవత్సరాల క్రితం ఎలక్షన్ల ముందు కార్మికుల ముందుకు కాంగ్రెస్ పార్టీ వారు వచ్చి కెసిఆర్ గారు నెలకొక బోర్డు పెడితే మేము రెండు బోర్డు లు నిర్వహిస్తామని 250 గజాల స్థలం ఇప్పిస్తామని, 30 లక్షలు వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని పెర్క్స్ మీద ఇన్కంటాక్స్ రద్దు చేపిస్తామని ఇవిగాక అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత రికగ్నైజేషన్లు, రీప్రజెంటేషన్ ఏఐటీయుసి, ఐఎన్టీయూసీ యూనియన్స్ మెడికల్ బోర్డును పోగొట్టే ప్రయత్నం చేస్తుందని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని కార్మికులు ఎటు పోయినా ఎటు వంటి ఇబ్బంది పడ్డ పర్లేదు అని తమ సొంత ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నాయని అన్నారు. వీరి వెంట తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, మెడికల్ బోర్డుకు సంబంధించిన బాధితులు పాల్గొన్నారు.

## నేడు "గంగారంలో" మంత్రి తుమ్మల పర్యటన....

### పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే హాజరుకానున్నారు

సత్తుపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త

సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (సిట్టినాయన) తనయుడు గ్రామ అభివృద్ధి ప్రదాత మండల యువజన కాంగ్రెస్ నేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) సొంత నిధులతో నిర్మించ తలాఎట్టిన ఇంటిగ్రేటెడ్ పంచాయతీ భవన నిర్మాణానికి, ప్రకాష్ నగర్ కాలనీలో సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతిని గెలిపించిన అనంతరం గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు చేపడతానని బ్రహ్మాండమైన మేనిఫెస్టోను విడుదల చేసి ఎన్నికల్లో ప్రచారం చేశారు.

# అనుమతు లేనిదే మట్టి తరలిస్తే జరిమానా

## జూలపల్లి తహసిల్దార్ బి.వనజ

జూలపల్లి, ప్రభాతవార్త:





జూలపల్లి మండలంలో వడకాపూర్, కుమ్మరికుంట, అబ్బాపూర్, గ్రామాల్లో అనుమతి లేనిదే గ్రావెల్ మట్టి తరలిస్తున్న వడుకపూర్ గ్రామ శివారులో ఒక జెసిపి నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నామని, అలాగే కుమ్మరి కుంట గ్రామ శివారులో ఒక జెసిపి నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నామని తహసిల్దార్ బి.వనజ తెలిపారు. ఇకనుండి గ్రావెల్ మట్టి తీసుకెళ్లాలని ఉంటే అనుమతులు పొంది ట్రాక్టర్ ట్రిప్పుకి 200 చెల్లించి కార్యాలయం నుండి అనుమతి పొందాలని, అలాగే ఇందిరమ్మ ఇంటి నిర్మాణంకు అనుమతులు పొంది, మట్టి( మొరము)ను పోయించుకోవాలని తాసిల్దార్ తెలిపారు. అలాగే అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలించిన జెసిపికి మొదటిసారిగా అయితే 50 వేల రూపాయలు, రెండవసారి పట్టుబడితే ఒక లక్ష జరిమానా విధిస్తామని ట్రాక్టర్ యాజమాన్యులకు వివరించారు. ట్రాక్టర్ అయితే మొదటిసారిగా 5000, రెండవసారి పట్టుపడితే పదివేల జరిమానా విధించబడునని, టిప్పర్ కు మొదటిసారి 25వేల జరిమానా విధించబడునని తహసిల్దార్ బి. వనజ తెలిపారు. ఇకనుంచి అనుమతితో గ్రావెల్ మట్టిని తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి ఎస్సై సనత్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, రెవెన్యూ సిబ్బంది, ఉపసర్పంచులు, ట్రాక్టర్ యాజమాన్యం ఉన్నారు.

# సమాచారం ఇవ్వకుండా ఇండ్లకు నెంబర్లు వేయడం దౌర్జన్యం

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా నెంబర్లు వేయడం దౌర్జన్యమని బుధవారంపేట గ్రామస్తులు అన్నారు. సింగరేణి అధికారులు ముందస్తు సమాచారం లేకుండా దొంగచాటున ఇండ్లకు నెంబర్లు వేయడం నిరసిస్తూ రామగిరి మండలంలోని బుధవారంపేట గ్రామస్తులు శనివారం మంథనిపెద్దపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బుధవారంపేట ఎనిమిదో వార్డులో గత నాలుగు రోజుల నుంచి రెవిన్యూ, సింగరేణి అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా నెంబర్లు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తమ ఇండ్లను ఇవ్వబోమని తమ ప్రాణాలైనా అర్పిస్తామని సింగరేణికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం సింగరేణికి తొత్తులుగా మారి ప్రజలను మోసం చేస్తున్నారని అగ్రహ వ్యక్తం చేశారు. ఇంటి నెంబర్ల విషయంలో అధికారుల తీరును మార్చుకొని గ్రామ ప్రజలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ భవిష్యత్తును విచ్ఛిన్నం చేసే కుట్రకు ప్రజలంతా ఏకతాటిపై ఎంతటి పోరాటానికైనా సిద్ధమని అన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ నుండి తేలుకుంట వచ్చే మార్గ మధ్యంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీకొని ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన తోడేటి సాయికిరణ్ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. కుటుం బీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన తోడేటి సాయి కిరణ్ (24) తన ఇంటిలో వ్యక్తిగత సమస్యల వల్ల గత నెల రోజుల నుండి తేలుకుంట గ్రామంలో మా పెద్ద అత్తమ్మ అయిన తీగల రమ శ్రీనివాస్ వాళ్ల వద్ద ఉంటున్నాడని, అట్టి క్రమంలో సొంత గ్రామం కొత్తూరు వెళ్లి వ్యవసాయ కరెంటు మోటార్ మరమ్మత్తులు చేసి తిరిగి నిన్న రాత్రి 8:30 గంటల ప్రాంతంలో పెద్దాపూర్ నుండి తేలుకుంట వెళ్తున్నానని మృతుడి భార్యకు ఫోన్లో తెలిపారని, రాత్రి సమయంలో అతను ఇంటికి రాకపోవడంతో, రాత్రి అయిన ఇంటికి వస్తాడని ధీమాతో ఉన్నామని, అనంతరం 27/12/2025 ఉదయం 6:30 గంటల సమయంలో తేలుకుంట గ్రామస్తులైన గొడిసెల రవి ఉదయం వాకింగ్ వెళ్తున్న పెద్దాపూర్, తేలుకుంట గ్రామ మధ్యలో రహదారి పక్కన దారి మైసమ్మ గుడి వద్ద నా భర్తకి యాక్సిడెంట్ అయినదని ఫోన్ చేసి తెలుపగా నేను మా మామ, అత్తమ్మ అయిన రమ కలిసి అక్కడికి వెళ్లి చూడగా నా భర్త సాయి కిరణ్ రక్తపు మడుగులో తల పగిలి నోటి, ముక్కు, చెవుల నుండి రక్తం కారి చనిపోయి ఉన్నాడు. అని మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ తెలిపారు.

# అంబాలలో విషాదం...

## - ఆన్‌లైన్ బెట్టింగ్ వలలో పడి

## 13 లక్షల అప్పులు

## -గడ్డి మందు తాగి మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన బరుపాటి శ్రీకాంత్ (27) ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి, సుమారు 13 లక్షల రూపాయల అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చలేకపోతున్నానే బెంగతో ఈనెల 25న రాత్రి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. ఈ ఘటనపై శ్రీకాంత్ అన్న బరుపాటి శివ ఫిర్యాదు మేరకు సిఐ ఈ. హరికృష్ణ నేతృత్వంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌ల వల్ల ఎంతటి దుస్థితి వస్తుందో ఈ ఘటన స్పష్టంగా చెబుతోందని, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడితే కుటుంబాలు కూడా కూలుతాయని గ్రామంలోని పలువురు చర్చించుకుంటున్నారు.

# వృద్ధురాలి పుస్తెల తాడు చోరీకి యత్నం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని డిసిఎంఎస్ కాంప్లెక్స్ వద్ద జీల్గుల గ్రామానికి చెందిన తంగేళ్ల కనక లక్ష్మి అనే వృద్ధురాలి మెడ నుండి గుర్తు తెలియని వ్యక్తి పుస్తెల తాడు చోరీకి యత్నించాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.... మధ్యాహ్నం మూడు గంటల సమయంలో కనక లక్ష్మి డిసిఎంఎస్ కాంప్లెక్స్ షాపుల ముందు నడిచి వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలో నుండి పుస్తెల తాడు చోరీకి యత్నించాడని, ఈ సంఘటనలో ఆమె కింద పడగా స్వల్ప గాయాలయ్యాయని, ఆమె గట్టిగా అరవడంతో గుర్తు తెలియని వ్యక్తి పారిపోయాడని అన్నారు. అక్కడున్నవారు అతనిని పట్టుకోడానికి ప్రయత్నించగా పారిపోయాడు.

# నేరాలు-దారుణాలు

# లక్ష్మీపూర్ గ్రామంలో దారుణ హత్య

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో పెద్దపెల్లి జిల్లా, తురకల మద్దికుంట గ్రామానికి చెందిన బుర్ర మహేందర్ ని 33 లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గర్వాంద సంధ్య, జగిత్యాలకు చెందిన భైరవేణి సమత వారికి సంబంధించిన మరికొంతమందితో కలిసి లక్ష్మీపూర్ గ్రామంలో గర్వంద సంధ్య ఇంటికి దగ్గరలో గల రోడ్డుపై బుర్ర మహేందర్ తలపై బలమైన ఆయుధాలతో దాడి చేసి చంపారని మృతుడి తండ్రి బుర్ర శంకర్ ఫిర్యాదుతో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రమాదంలో ఒకరికి గాయాలు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి కాలు విరిగింది. స్థానికుల కథనం ప్రకారం కథలపూర్ మండలం కలికోట గ్రామానికి చెందిన ఒడ్డారపు బ్రహ్మయ్య అనే వ్యక్తి వేములవాడ మం డలం చేక్కపల్లి వెళ్లి తిరిగి స్వగ్రామమైన కలికోటకు వెళ్తుండగా చం దుర్తిలో పోలీసులను చూసి ఆకస్మాత్తుగా బైకును నిలపడంతో అదుపుతప్పి కింద పడగా బ్రహ్మయ్యకు కాలు విరిగింది. చికిత్స నిమిత్తం పోలీస్ సిబ్బంది 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.

# సిలిండర్ గ్యాస్ లీక్ అయి చెలరేగిన మంటలు

చందుర్తి, ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ఓ టిఫిన్ సెంటర్ లో శనివారం ప్రమాదవశాత్తు సిలిండర్ నుండి గ్యాస్ లీక్ కావడంతో మంటలు చెలరేగాయి. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గడ్డం మల్లేశంకు చెందిన టిఫిన్ సెంటర్ లో సిలిండర్ నుండి గ్యాస్ లీక్ కావడంతో మంటలు అంటుకున్నాయి. స్థానికులు వెంటనే డయల్ 100 ద్వారా పోలీసుల కు సమాచారంఅందించగా వెంటనే స్పందించిన బ్లూకోల్ట్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గోనెసంచుల ద్వారా మంటల్ని ఆర్పి వేశారు. మంటలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకొని, ఎలాంటి నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించిన చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి, వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్‌లు బ్లూ కొల్ట్ సిబ్బంది ని అభినందించినారు.

# రైతు కూలీలపై తేనెటీగల దాడి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



వ్యవసాయ పనులు చేస్తుండగా తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేయడంతో రైతులు తీవ్రంగా గాయప డ్డారు. కోనరావుపేట మండలం రామన్న పేట గ్రామానికి చెం దిన తడకమడ్ల అర వింద్ రెడ్డి తన వ్యవ సాయ పొలంలో 20 మంది కూలీలతో కలిసి వరి నాట్లు వేస్తున్నారు. దీంతో ఒక్కసారిగా రైతు అరవింద్ తన తల్లి సత్తవ్వ పై తేనెటీగలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. కొంత మంది కూలీలపై కూడా దాడిచేశాయని అన్నారు. తీవ్రంగా గాయపడ్డ అరవింద్, సత్తవ్వ లను చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థాయిని మరిచి మాట్లాడొద్దు

## మండల బి ఆర్ ఎస్ నాయకులు

కథలాపూర్ ప్రభాతవార్త

బి ఆర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ స్థాయి మరిచి విమర్శించడం సరికాదన్నారు. మండల కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలను వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు స్థానిక వేములవాడ నియోజకవర్గం ప్రజలకు వివరించగా. దానిని స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్



విమర్శించడంతో. వారి మాటలను ఆసరాగా చేసుకుని స్థానిక కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల శాఖ అధ్యక్షులు వారి స్థాయినీ మించి మాట్లాడడం మంచిది కాదని.వారి స్థాయి నీ బట్టి మాట్లాడితే బాగుంటదని కథలాపూర్ మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకు లను హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడి . రెండు సంవత్సరాలు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు ప్రజా ప్రభుత్వం పథకాలు అందించకుండా స్థాయిని మరచి మాట్లాడం సరి కాదు . రైతులకు సమయానికి యూరియా అందుబాటులో లేక పోవడం, రైతు బంధు రైతులకు వేయకపోవడం ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం కాంగ్రెస్ పార్టీ ఒట్టేద్దు పోకడలాలకు నిదర్శనం అని. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అన్నారుఈ సమావేశంలో కథలా పూర్ మండల మాజీ ఎంపీటీసీ మామిడి పెల్లి రవి, సిరికొండ మాజీ ఎంపీటీసీ దోప్పాల హైమావతి జలంధర్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తిట్ల శంకర్, మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు నల్ల గంగాధర్,ముంజ దశ గౌడ్,ముస్కరి కిరణ్,తీరు జానీ, ఊదుగుల ఓంకార్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ప్రజలకు అండ

కోరుట్ల, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ప్రజలను అండగా ఉంటుందని అనారోగ్య సమస్యల వల్ల ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు. కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రూ. 20 లక్షల 66 వేల విలువ గల 45 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల నియోజకవర్గ వివిధ హోదాల నాయకులు కార్యకర్తల తో కలిసి పంపిణీ చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యం క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని గడిచిన 20 నెలల వ్యవధిలో సుమారు 6 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్య వల్ల ఆసుపత్రి లో చేరి వైద్యం నిమిత్తం ఖర్చైన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఏ విధంగా జరిగితే ఆ విధంగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయి కావున ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు కూడా త్వరగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి



ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసింది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్నీ వర్గాల ప్రజలను అండగా నిలుస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల న నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు,వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రమణీయంగా సాగిన శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని అయ్యప్పగుట్టపై గల శ్రీ అయ్యప్ప స్వామి జ్ఞాన సరస్వతి మాత దేవాలయంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం ఆలయ అర్చకులు పాలెపు రాము శర్మ ఆధ్వర్యంలో అత్యంతం రమణీయంగా సాగింది. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు అయ్యప్పస్వామి మూలవిరాట్కు, ఉత్సవమూర్తికి





ఫల పంచామృతాభిషేకాలు చేపట్టారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు చేపట్టగా, ఆలయ మండపంలో గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తులకు చేపట్టిన ప్రత్యేక అలంకరణ చూపరులను ఆకట్టుకుంది. ముందుగా గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులకు వేలాది మంది భక్తుల సమక్షంలో పంచామృతాభిషేకాలు చేపట్టారు. ఈ వేడుకల్లో





మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. పట్టణంలోని పలు దేవాలయాల పక్షాన అయ్యప్ప స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటున అందిస్తానని, ఆలయ ఆవరణలో నిర్వహించబోయే శివాలయ నిర్మాణానికి తన వంతు సహకారాలతో పాటు ప్రభుత్వ పక్షాన ఆర్థిక సాయం అందేందుకు కృషి చేస్తానన్నారు. భక్తుల నామస్మరణలతో అయ్యప్ప ఆలయమంతా మార్మోగింది. 50 వేల పైచిలుకు భక్తులు హాజరు కాగా ఆలయ పక్షాన భక్తులందరికీ మహా అన్నదాన ప్రసాదం చేపట్టారు. సాయంత్రం అయ్యప్ప స్వాములు అయ్యప్ప గుట్ట చుట్టూ పేటతుల్లి ఆడి, మహిషిని సంహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత అధ్యక్షుడు చిత్రాల నారాయణ ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాసులతో పాటు కార్యవర్గ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నట్టలనివారణ మందుల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త:

ఒడ్యాడ్ గ్రామంలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గొర్రెలమేకల నట్టలనివారణ మందుల పంపిణీ విజయవంతంగా నిర్వహిం చారు. సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడు తూ పశుసంపద ఆరోగ్యంగా ఉంటేనే రైతులు, గొర్రెల పెంపకదారులకు మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. గొర్రెలు, మేకల్లో నట్టల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను నివారించేందుకు ఈ మందులు ఎంతో ఉపయోగకరమని పశు వైద్య అధికారులు తెలిపారు.

కోరుట్ల వార్త


## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గోవిందారం విద్యార్థుల ఎంపిక

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ గోవిందారం పాఠశాలకు చెందిన కే. యశ్వంత్, ఏ. శ్రీహర్ష జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యా యులు ఎండీ అష్ఫాక్ హుస్సేన్ విద్యార్థులను అభినందించి, రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. వారికి శిక్షణ అందించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ప్రశాంత్ ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ఎంపికపై ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ పుల్లూరి ఉమారాణి దేవయ్య, ఏపీసీ చైర్మన్ లావణ్య, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మేడిపల్లి పాలక వర్గాన్ని అభినందించిన చల్మెడ



మేడిపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ..బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గ్రామ సర్పంచి మకిలి దాసు, ఉప సర్పంచి తోపారపు అర్జున్, వార్డ్ నెంబర్ కోఆప్షన్ నెంబర్స్ సన్మానించారు. బిఆరెస్ పార్టీ మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దేశవేని కృష్ణ, ఆర్మూర్ హరీష్ నిరోషా, డబ్బా మానస బాబు గౌడ్, ఎండీ ఆన్సర్ , నీలం నవీన్ , మెట్టు ప్రకాష్ , అనిల్, మకిలి సురేష్, లావణ్య నరసయ్య, తోపారపు నవీన్, అజీమ్, మల్లారెడ్డి, తునికి శంకర్, రామదాస్, జనార్దన్ రెడ్డి , ఆర్మూరి వంశి ,మేడిపల్లి వనిత, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బేతని హాస్పిటల్ ప్రారంభం

భీమారం, ప్రవాతవార్త:

భీమారం మండల కేంద్రంలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన బేతని హాస్పిటల్ ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని హాస్పిటల్ నిర్వాహకులు



డాక్టర్ కొంతం జాషువా కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెక్కపెల్లి స్వాతి-సంజీవ్ పాల్గొని మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించే ఇలాంటి ఆసుపత్రులు ఎంతో అవసరమని అన్నారు. డాక్టర్ కొంతం జాషువా మాట్లాడుతూ, పట్టణాలకు కొంత దూరంలో ఉన్న భీమారం మండలంలో హాస్పిటల్ ప్రారంభించడం ఆనందంగా ఉందని, ఈ ఆసుపత్రిలో ల్యాబ్ సౌకర్యంతో పాటు మెడికల్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ధరలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చెక్కపెల్లి స్వాతి-సంజీవ్, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, భీమారం గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్, కాంగ్రెస్ నాయకులు శంకర్ గౌడ్, స్వామి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు సహకరించండి

రామగిరి, ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు సహకరించాలని ఆర్జీ 3 జీఎం సుధాకర్ రావును సర్పంచ్ జంగిల్ పోచాలు సమ్మక్క సారలమ్మ కమిటీ చైర్మన్ పిడుగు శంకర్‌లు కోరారు. శనివారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో గల ఆర్జీ 3 జీఎం కార్యాలయంలో జీఎం సుధాకర్ రావుకు వినతిపత్రం అందజేశారు. జనవరి 27 నుండి జరిగే జాతరకు గాను అమ్మవార్ల గద్దెల చుట్టూ పైపులు ఇవ్వాలని, విద్యుత్ దీపాలను అందించాలని వినతి పత్రం అందజేశారు. ఓసీపీ 1 ప్రాజెక్టు అధికారి నుంచి తీసుకోవాలని ఆయన ఉత్తరాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిడుగు నరసయ్య సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మరియు సమ్మక జాతర చైర్మన్ తదితరులు ఆర్జీ 3 జీఎంను శాలువాతో సత్కరించారు.

## నూతన ట్రాన్స్ కో ఏఈగా సాయినాథ్

ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి మండలానికి ట్రాన్స్ కో నూతన ఏఈ గా కోల సాయినాథ్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఏఈ గా పనిచేసిన రవి నాయక్ ప్రమోషన్ పై ఇతర చోటుకు బదిలీ కాగా, కామారెడ్డిలో ఏఈ గా పని చేసిన సాయినాథ్ బదిలీపై ధర్మపురి మండలానికి రావడంతో నూతన పదవి బాధ్యతలు స్వీకరించారు. తమ విధి నిర్వహణలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని కంది కట్కూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం సైకిళ్ళు అందజేశారు. కేంద్ర సాయ మంత్రి బండి సంజయ్ చొరవతో23 మంది విద్యార్థులకు గ్రామ సర్పంచ్ చింతపెల్లి విజయమ్మ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేణురావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచులను సన్మానించిన రాష్ట్ర మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్ ప్రభాతవార్త,

మండలంలోని వెల్ది, లక్ష్మీ ్మపూర్ గ్రామాల సర్పంచిగా విజయం సాధించిన పెంచాల కిషన్ రావు , ఎడ్ల సత్యనారాయణ ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ఘనంగా సన్మానం చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు.



## అభివృద్ధిపై దృష్టి పెట్టిన సర్పంచ్

-నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యేకు వినతి

-మాట ఇచ్చినట్టే అభివృద్ధి పనులు చేసి చూపిస్తా

-పెద్దాపూర్ గ్రామపంచాయతీ ని మోడల్ గా తీర్చిదిద్దుతా

-పెద్దాపూర్ సర్పంచ్ తొగరు శ్రీనివాస్

జూలపల్లి, ప్రభాతవార్త:



మాట ఇచ్చినట్టే అభివృద్ధి పనులు చేసి చూపిస్తా అని పెద్దాపూర్ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ కలిసి గ్రామ పంచాయితీ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. మెయిన్ డ్రైనేజీ సిస్టం, శ్రీ యోగానంద లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయానికి వెళ్లి దారిని మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ పెద్దాపూర్ గ్రామపంచాయతీని మోడల్ గా తీర్చిదిద్దుతా అని తెలిపారు. నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునే దిశగా ఎమ్మెల్యే సహకారంతో గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు. ప్రజలకు మోలిక సదుపాయాలు కల్పిస్తానని, ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే అండర్‌పాస్ పనులకు అడ్డుకున్న గ్రామస్తులు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం బేగంపేట గ్రామ పరిధిలో నేషనల్ హైవే ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన అండర్‌పాస్లను సర్పంచ్ మంథని చందు ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సందెల రేణుక కుమార్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు శనివారం అడ్డుకున్నారు. గ్రామ పరిధిలో తక్కువ ఎత్తు, తక్కువ పొడుగుతో అండర్ పాస్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. అండర్‌పాస్లు ఈ విధంగా నిర్మిస్తే భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడి, భవిష్యత్తులో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రతినిధులు గ్రామ ప్రజలతో కలిసి నిర్మాణ స్థలానికి చేరుకుని నేషనల్ హైవే అధికారులతో వాదనలు జరిపారు. ప్రజల భద్రత, రవాణా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అండర్‌పాస్లను ప్రమాణాలకు అనుగుణంగా ఎత్తు, పొడుగు పెంచి నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ప్రమాణాల ప్రకారం కొత్త డిజైన్ సిద్ధం చేసి, గ్రామ ప్రజల సమ్మతితోనే పనులు కొనసాగించాలని స్పష్టం చేశారు.

## నూతన దంపతులకు మ్యారేజ్ సర్టిఫికెట్ అందజేత

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన ఇస్కిల్ల రేణుక, బొంగు నాగరాజు దంపతుల వివాహం ఇటీవల జరిగింది. ఈ సందర్భంగా నూతన దంపతులకు సర్పంచ్ మీర్యాల్కర్ బాలాజీ, సెక్రెటరీ శ్రీకాంత్ లు గ్రామపంచాయతీ నుండి మ్యారేజ్ సర్టిఫికెట్ అందజేశారు. ఆఫీసుల చుట్టూ తిరగనీయకుండా గ్రామపంచాయతీ పరిధిలోనే వివాహ ధృవీకరణ పత్రం అందజేయడం ఆనందంగా ఉందన్నారు.

## కొండూరు రవీందర్‌ను సన్మానించిన నాగం కుమార్

చందుర్తి ప్రభాతవార్త:



జిల్లా డీసీసీబీ, సహకార బ్యాంకు చైర్మన్ గా 20 సంవత్సరాలు గా పనిచేసిన కొండూరు రవీందర్ రావు ను చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ శనివారం సన్మానించారు, కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో నాగం కుమార్ రవీందర్రావును శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు, జిల్లా సహకార బ్యాంకు సంస్థకు 20 సంవత్సరాల పాటు సేవలందించిన రవీందర్ రావు ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ ఉపసర్పంచ్ గంట మల్లేశం నాయకులు ధర్మపురి శ్రీనివాస్, భీమరాజు కనకరాజు, దయ్యాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

వేములవాడ అర్బన్ ప్రభాతవార్త:





వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సంధనాల శ్రీనివాస్ తండ్రి సంధనాల రాజయ్య ఇటివల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ..బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు .. పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి సీనియర్ నాయకులు రంగు రాములు గౌడ్, మచ్చ లక్ష ్మణ్, నవీన్ రావు, శ్రీనివాస్, పదిరే వెంకటేష్, ఇనుకొండ గణేష్, మెతుకు రాజు, వేణు, శ్రీకాంత్, వెంకటేష్, జహంగీర్, రాజేష్ తదితరులు ఉన్నారు.

## స్పోర్ట్స్ డ్రెస్ స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

తిమ్మాపూర్, ప్రబాత వార్త:



తిమ్మాపూర్ మండలం పోలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోవిజన్ రెస్క్యూ ఆధ్వర్యంలో ఆరు ఏడు ఎనిమిది తరగతుల పిల్లలకు స్కూల్ బ్యాగులు, స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజన్ రిస్క్యూ కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఆటల్లో చదువులో చురుగ్గా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజర్ రాము, ఇన్చార్జ్ హెచ్ఎం మేడారం కరుణాకర్, కే సత్యనారాయణ, టీ యాదాదేవి, ఎండి కాలేషా అలీ, పిట్టల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సేవలో ముందుండాలి

: జువ్వాడి నర్సింగరావు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** ప్రజలకు సేవ చేస్తూ ప్రజా సేవలో ముందుండాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నర్సింగరావుకు భారీ ఘన స్వాగతం పలికారు. గ్రామానికి చేరుకొని పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ర్యాలీగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ డబ్బా గ్రామ శాఖ అధ్యక్షుడు భూస రాజేశ్వర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పుప్పాల వనిత గజేందర్ తోపాటు సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీ కండువాను నర్సింగరావు ఆధ్వర్యంలో స్వీకరించారు. నూతనంగా పార్టీలోకి వచ్చిన వారికి ప్రత్యేక ఆహ్వానాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతు గజేందర్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి డబ్బా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని వివరించారు. డబ్బా గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, డబ్బా మాజీ ఉపసర్పంచ్ భూసరాజేశ్వర్, పుప్పాల వనిత గజేందర్ కు తెలియజేయాలని నర్సింగరావు సూచించారు. ప్రభుత్వం తరపున వచ్చే నిధులు సిసి రోడ్లు మురికి కాలువల నిర్మాణానికి నా వంతు



కృషి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఐదుగురు లబ్దిదారులకు నర్సింగరావు అందజేశారు. మహిళలు నర్సింగరావుకు భారీ స్వాగతాన్ని పలికారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, అమ్మక పేట సర్పంచ్ భాస్కర్ రెడ్డి, యామాపూర్ సర్పంచ్ కనుక నాగేష్, గోదూరు సర్పంచ్ బండి రాజేష్, డబ్బా ఉపసర్పంచ్ రాపల్లి మహేష్, డబ్బా విడిసి చైర్మన్ జాన శంకర్, దేశెట్టి జీవన్, తెలు రమేష్, భూస రమేష్, పుప్పాల చిన్న గజేందర్, భూస ప్రశాంత్, దుద్దుల లింగన్న పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలి

మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్లు మంజూరు చేయాలని మెట్ పల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూ జే హెచ్ 143 అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ హెచ్ 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపుమేరకు శనివారం చలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి మెట్ పల్లి ప్రెస్ క్లబ్ నుండి జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో అల్లం నారాయణ మీడియా అకాడమీ చైర్మన్ గా ఉన్న కాలంలో రాష్ట్రంలో 23.వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు మంజూరు చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రస్తుత మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి తన ఇష్టానుసారంగా జర్నలిస్టులకు అన్యాయం చేకూర్చే విధంగా జీవో నెంబర్ 252 ను తీసుకువచ్చి మీడియా జర్నలిస్టులు, వర్కింగ్ జర్నలిస్టులు అని విభజించి అక్రిడేషన్లకు కోత విధించారని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గతంలో కేటాయించిన అక్రిడేషన్ ల విధానాన్ని అనుసరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోరుకంటి విజయ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ బెజ్జారపు నవీన్, జిల్లా కోశాధికారి ఏనుగందుల గోపి గౌడ్, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు బండారి శివకుమార్, కోశాధికారి దురిశెట్టి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రత్నాకర్, ముఖ్య సలహాదారులు మ్యాదారపు మారుతి, మనోహర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ మందుతో నల్లతామర పురుగు అంతం

తామర పురుగులు నివారణకు గ్రీప్స్ క్లియర్ తో మంచి ఫలితాలు

సైంటిస్ట్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ పాపతోటి నరేంద్ర కుమార్



**మంగపేట డిసెంబర్27, ప్రభాతవార్త.** నల్లతామర నివారణకు సేంద్రీయ మందు గ్రీప్స్ క్లియర్. భూసారం పెంచేందుకు, నేల తల్లిని కాపాడుకునేందుకు రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సూచిస్తున్నారు. సేంద్రియ ఎరువులతో పండించిన పంటలకు మార్కెట్ లో అధిక ధరలు ఉండడం తో రైతులు మంచి లాభాలు పొంద వచ్చు. ముఖ్యంగా మిర్చి,పత్తి పంట సాగులో ప్రధాన శత్రువుగా మారిన నల్ల తామర పురుగు నివారణకు సేంద్రియ మందు గ్రీప్స్ క్లియర్ పిచికారితో అడ్డుకట్ట వేయవచ్చని గ్రీప్స్ క్లియర్ సేంద్రియ మందు కనుగొన్న జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు సైంటిస్ట్ డాక్టర్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ డా.పాప తోటి నరేంద్ర కుమార్ తెలిపారు. శని వారం మంగపేట మండలంలోని కమలాపురం, తిమ్మంపేట, రాజుపేట, కత్తిగూడెం గ్రామాలోని మిరప పంట క్షేత్రాలను సందర్శించారు. ఈ క్రమంలో మిరప పంటలో నల్లతామర పురుగు, ఎర్రతామర పురుగు నివారణకు గ్రీప్స్ క్లియర్ పిచికారి చేసిన రైతుల అనుభవాలు తెలుసుకున్నారు. గ్రీప్స్ క్లియర్ సేంద్రియ మందు వాడకంతో మిరప పంటలు నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు ఉధృతి తగ్గిందని రైతులు డాక్టర్ గాజుల ప్రభాకర్, డాక్టర్ పాప తోటి నరేంద్ర కుమార్ కి రైతులు తెలిపారు. మిరప పంటలో నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు నివారణకు ఈ మందు మెరుగ్గా పనిచేస్తుందని రైతులు తెలిపారు.గ్రీప్స్ క్లియర్ ఆర్గానిక్ మందు పిచికారితో తామర పురుగులు అంతం.మిరప పంటలో వచ్చిన నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు నివారణకు జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు సైంటిస్ట్ డాక్టర్ గాజుల ప్రభాకర్, దీనితో పంట దిగుబడి అధికంగా ఉంది.మిరప తోట ఎటువంటి ముడత లేకుండా ఆరోగ్యకరమైన ఎదుగుదలతో మంచిగా ఉందని కమలాపురం గ్రామానికి చెందిన రైతులు చింతా గోపాలకృష్ణ, చింతా పున్నారావు, పచ్చా శేషగిరిరావు, తిమ్మంపేట రైతుపోకల శ్రీకాంత్, పూజారి ఆదినారాయణ గ్రీప్స్ క్లియర్ సేంద్రీయ మందు పనితనాన్ని తెలిపారు. తామర పురుగులు నివారణకు గ్రీప్స్ క్లియర్ తో మంచి ఫలితాలు. సైంటిస్ట్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ పాపతోటి నరేంద్ర కుమార్.మనదేశంలో మిర్చి, పత్తి, మామిడి, ద్రాక్ష, కూరగాయ పంటకు నల్ల తామర అపార నష్టాన్ని కలిగిస్తోంది.పంటలు పూత దశలో ఉన్నప్పుడు ఇది వ్యాపిస్తోంది.పూత రాలిపోతూ మొక్క నల్లగా మారుతుంది.ఈ ప్రభావం కాత పైన పడుతోంది. చాలాసార్లు పంటలో 50 శాతం పైగా నష్టపోవాల్సి వస్తోంది.దీని నివారణకు సరైన మందు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని అగ్రిహ బ్లో జీపీ అవెన్స్ అనే అంకుర సంస్థ వారు గ్రీప్స్ క్లియర్ రూపొందించాము.ఇది తొలి సేంద్రియ నల్లతామర నాశిని.లీటరు నీటికి ఐదు నుంచి ఆరు మిల్లీలీటర్ల గ్రీప్స్ క్లియర్ మందును కలిపి పిచికారి చేస్తే నల్ల తామర పురుగును,ఎర్ర తామర పురుగును నివారించవచ్చు. దీనితో పంట చేను కూడా మంచి ఎదుగుదలతో ఉంటుంది. మిర్చి పంటల క్షేత్రాలను సందర్శించిన కార్యక్రమంలో జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు,గ్రీప్స్ క్లియర్ రూపకర్తలు డాక్టర్ గాజుల ప్రభాకర్, డాక్టర్.పాపతోటి నరేంద్ర కుమార్, రైతులు చింతా గోపాలకృష్ణ, చింతా పున్నారావు, పచ్చా శేషగిరిరావు,పోకల శ్రీకాంత్, రైతు పూజారి ఆదినారాయణ,గ్రీప్స్ క్లియర్ డీలర్ జమ్ముల బాలక్రిష్ణా రెడ్డి,బత్తుల ప్రణీత్ ఉన్నారు.

# మెట్‌పల్లి వార్త

## మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తే చర్యలు

మున్సిపల్ కమిషనర్ టి.మోహన్





**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణం చేపట్టిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ టి మోహన్ తెలిపారు. శనివారం పట్టణంలోని సర్వే నెంబర్ 1177 లో మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మించిన ప్రీ కాస్ట్ వాల్ నిర్మాణంపై ఫిర్యాదులు అందగా అట్టి నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో కూల్చివేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని పేర్కొన్నారు. అనుమతి లేకుండా నిర్మాణం చేస్తే పురపాలక చట్టం 2019 ప్రకారం చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఓ రాజేంద్రప్రసాద్, టిపిబిఓ యమునా, రాజేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ డైరీతో ప్రయోజనాలు ఎన్నో

బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి



**మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:** అడ్వకేట్ డైరీతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కంతి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన న్యాయవాదుల డైరీల్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన చట్టాలు, కోర్టు ఫీజు వివరాలే కాకుండా అన్ని బార్ అసోసియేషన్ ల న్యాయవాదుల వివరాలు ఉన్న డైరీలు న్యాయవాదులందరికి ప్రయోజనకరంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, న్యాయవాదులు కొండా ప్రవీణ్ కుమార్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, ఏలేటి రామ్ రెడ్డి, బర్ల లక్ష్మణ్, సోమ భూమేశ్వర్, వడ్డేపల్లి శ్రీనివాసన్, దయాకర్ వర్మ, ఒగులపు శేఖర్, కట్టా నర్సాగౌడ్, ఒజ్జెల శ్రీనివాస్, రాంపల్లి జగన్, మన్నె గంగాధర్, గురిజెలా గోపి, ఆకుల మానస, అలాల శంకర్, చైతన్య, యుగంధర్, విష్ణువర్ధన్, ద్యావని సత్యనారాయణ, చింతకుంట శంకర్, సందీప్, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

## కనీస వేతనం అమలు చేయాలి

**పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలి**

**ఆశాల పని భారం తగ్గించాలి బాధ వేణి మంజుల జిల్లా అధ్యక్షురాలు**

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త**

:ఆశ వర్కర్ ల కు కనీస వేతనం అమలు చేయాలని జిల్లా అధ్యక్షురాలు బాదవేణి మంజుల డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ లో చేసిన లెప్రసి సర్వేకు అదనంగా డబ్బులు చెల్లించాలన్నారు . ప్రజలకు సేవలు అందించడానికి ఆశా వర్క లు నిరంతరం సిద్ధంగా ఉన్నారన్నారు. పెండింగ్ లో వున్న పల్స్ పోలియో, స్థానిక ఎన్నికల ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/ లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలన్నారు



.పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు .గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు . ఆశాలకు రక్షణ కల్పించాలన్నారు . పని భారాన్ని తగ్గించాలన్నారు.డ్యూటీలు వేసే సందర్భంగా వెహికల్తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు .ఆశాల వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు ముషం రమేష్, కోడం రమణ, గణేష్, సూరం పద్మ, నక్క దేవదాస్ , మంజుల, గౌతమి, లావణ్య, జయశ్రీ,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వర్కింగ్ జర్నలిస్టులకు నష్టం కలిగే జీవో 252ను వెంటనే సవరించాలి

**అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందించాలి. టి యు డబ్ల్యూ జే హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నంబర్ 252 జర్నలిస్టుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి యు డబ్ల్యూ జే హెచ్143) జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. జీవోను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వద్ద చలో కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే హెచ్143 జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనల వల్ల క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మెజారిటీ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందే అవకాశాన్ని కోల్పోతారన్నారు. జీవోను రూపొందించిన విధానం జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాయడమేనని మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో జర్నలిస్టులు తమ ప్రాణాలను, ఉద్యోగాలను పణంగా పెట్టి పోరాటం చేశామన్నారు .తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమికను పోషించిన జర్నలిస్టు సమాజంపై నేడు ప్రభుత్వం కక్ష గట్టడం సమంజసం కాదన్నారు . ప్రజా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా ఈ జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. 252 జీవోను సవరించాలన్నారు . అనంతరం జిల్లా కలెక్టరేట్ ఏవో కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రానిక్ మీడియా టెన్యూ అధ్యక్షులు ఐరుకుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, గౌరవ సలహాదారులు రావలిల్ల సంతోష్ లతోపాటు వివిధ మండలాల ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గం, యూనియన్ నాయకులు,జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఈనెల 30న ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా

**ఏఐఎఫ్టీయూ న్యూ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పర్మిట్ రూములను చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్టీయూ న్యూ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం డిమాండ్ చేశారు. శనివారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో దశరథం మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న పర్మిట్ రూములను చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారులకు తెలియజేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈనెల 30న ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో గుజ్జె దేవదాస్,బొల్లా బత్తిని ఎల్లయ్య,గోని సత్యనారాయణ, చంద్రమౌళి పాల్గొన్నారు

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**



పట్టణంలోని అంబేద్కర్ నగర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి విద్యార్థులకు శనివారం రిటైర్డ్ ఉపాధ్యాయురాలు అంజనాదేవి నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యలో పోటీ తత్వం పెంచడానికి, విద్యా పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఈ బహుమతి ప్రదానం చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు.ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థిని విద్యార్థులకు 1000, 500 రూపాయల చొప్పున మొత్తం 7,500 నగదు బహుమతులు అందించారు .ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు పత్తిపాక శ్రీనివాస్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పొలాస మల్లేశం ఐత సత్యనారాయణ, బి మంజుల, ఎస్ రమాదేవి, గూడూర్ రవికుమార్, వరకాల రవీందర్, గంగాభవాని, సిరిపురం జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలోని కందికట్కూర్ గ్రామంలో శనివారం గొర్రెలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతలపెల్లి విజయమ్మ అతిథిగా పాల్గొన్నారు.పశువుల ఆరోగ్య పరిరక్షణకు నివారణ చర్యలు ఎంతో అవసరమన్నారు.అనంతరం మున్నూరు కాపు సంఘ సభ్యులు నూతన సర్పంచు విజయమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలోపశు వైద్యాధికారి పూర్ణ చంద్రిక, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేణురావు, ఉప సర్పంచ్ దొమ్మటి అజయ్, శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీధర్, శ్రీనివాస్, అనిల్, అశోక్, వెంకటి, పోచయ్య, బాలయ్య, మల్లేష్, పరశురాములు మల్లేశం పాల్గొన్నారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలోని కందికట్కూర్ గ్రామంలో శనివారం గొర్రెలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతలపెల్లి విజయమ్మ అతిథిగా పాల్గొన్నారు.పశువుల ఆరోగ్య పరిరక్షణకు నివారణ చర్యలు ఎంతో అవసరమన్నారు.అనంతరం మున్నూరు కాపు సంఘ సభ్యులు నూతన సర్పంచు విజయమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలోపశు వైద్యాధికారి పూర్ణ చంద్రిక, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేణురావు, ఉప సర్పంచ్ దొమ్మటి అజయ్, శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీధర్, శ్రీనివాస్, అనిల్, అశోక్, వెంకటి, పోచయ్య, బాలయ్య, మల్లేష్, పరశురాములు మల్లేశం పాల్గొన్నారు.




## వైభవంగా మహంకాళి అమ్మ బోనాలు

**గంభీరావుపేట,ప్రభాతవార్త**



:మహంకాళి అమ్మ బోనాలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో వైభవంగా జరిగాయి. రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ మహాకాళి ఆలయ ప్రథమ వార్షిక ఉత్సవాలలో భాగంగా ఇంటింటా బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం నిర్వహించిన అమ్మవారి కళ్యాణోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఊరేగింపులో పెద్ద ఎత్తున మహిళలతో పాటు రెడ్డి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కెరీర్ చార్ట్ అందజేత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని కందికట్కూర్ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బీసీ యువజన విభాగం మండల అధ్యక్షులు భూమల్ల ప్రశాంత్ కెరీర్ చార్ట్ను శనివారం అందించారు. వీడీ ఫౌండేషన్ అధ్యక్షులు వినోద్ ఆధ్వర్యంలో తయారు చేసిన చార్టు విద్యార్థుల ఉన్నత చదువుల కోసం దిక్సూచి అన్నారు. ఈ కార్యక్రమములోముఖ్య అతిథిగా ఎంఈఓ శ్రీనివాస్,గ్రామ ఉప సర్పంచ్ దొమ్మాటి అజయ్,వార్డు సభ్యులు రాగెల్ల అనిల్,బీసీ గ్రామ అధ్యక్షుడు జంగిటి అజయ్,కనకరావు,అనిల్,రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక..

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి స్వయంభు శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవస్థాన పాలక వర్గ ఎన్నికలు జరిగాయి.స్వయంభు శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవస్థాన పాలకవర్గ నూతన అధ్యక్షులుగా బండి చైతన్య,ఉపాధ్యక్షులుగా ఎగుమామిడి వెంకట రమణారెడ్డి,కోడం రమేష్,బత్తిని మల్లేశం,సామల గణేష్,సామల రమేష్ ప్రధాన కార్యదర్శి గా రాపెల్లి ఆనందం,కోశాధికారులుగా సుద్దాల కరుణాకర్, ఆసాని లక్ష్మారెడ్డి,సంయుక్త కార్యదర్శిగా,మచ్చ విజయ్,క్యారం జగత్,సాంస్కృతిక కార్యదర్శులుగా పడిగల రాజు,జూకంటి శివశంకర్,ప్రచార కార్యదర్శులుగా చెన్నమనేని ప్రశాంత్,ఎడమల శ్రీధర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగాఎడమల బాల్ రెడ్డి,రంగు అంజయ్య,కొండన్నపేట ఆంజనేయులు,జిందం సంతోష్,దొందడి రమేష్,విశ్వనాథుల రమేష్,పరికిపండ్ల రమేష్ లుఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీ ్మ రాజం,ఉప సర్పంచ్ అసాని శ్రీకాంత్ రెడ్డి ఎన్నికల అధికారి ఎడమల హనుమంత రెడ్డి లు ఘనంగా సన్మానించారు.లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల హక్కులను కాలరాసేలా జీవో 252

**-కలెక్టరేట్ ముందు జర్నలిస్టుల ఆందోళన**

**-అదనపు కలెక్టర్‌కు వినతి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 ను వెంటనే సవరించాలని పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యూజే హెచ్ 143 జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలని పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ముందు శనివారం ఆందోళనకు దిగారు. అనంతరం ఆడిషినల్ కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే హెచ్143 టెంజూ జిల్లా అధ్యక్షుడు కొట్టె సధానందం, టియుడబ్ల్యూజే హెచ్ 143 ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంకరి ప్రకాష్, నాయకులు ఎర్రోజు వేణు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 23వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని, ఇప్పుడు అది రద్దు చేసి, స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులివ్వాలని నిర్వహించడం దారుణమన్నారు. గతంలో జనరల్, స్పోర్ట్స్ కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని, ఇప్పుడీ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలో.. అదీ కార్టూనిస్టుల పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్‌కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు. బుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చేవారని, ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక దా ఉండదని, వలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్ పై అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే హెచ్143 టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దసాని సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్, జిల్లా నాయకులు తిర్రి తిరుపతి గౌడ్, కీర్తి రమేష్, దొమ్మటి రాజేష్, ఎన్ది తివారి, అర్కుటి మల్లేష్ యాదవ్, చిలపు కిషన్, కొయ్యడ తిరుపతి, తూర్పాటి శ్రీనివాస్, దుర్గం లక్ష్మణ్, తిర్రి సుధాకర్ గౌడ్, మార్వాక అంజి, డీఎల్ఎన్ చారీతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :

మండలంలోని ఆచంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఆరే తేజశ్రీ రాజశేఖర్, చిన్న ఆసంపల్లి సర్పంచ్ గుడి రజిని ప్రవీణ్ రెడ్డి,ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కరీంనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో సర్పంచులకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని గుర్తు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో



గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

# మహిళల కష్టాలకు చెక్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ అభ్యర్థి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామ పంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డులో రవాణా సౌకర్యం లేక మహిళలు పడుతున్న ఇబ్బందులను గమనించి నసర్పంచ్ అభ్యర్థి కోల భవాని అరుణ్, ఎన్నికల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా తన సొంత ఖర్చుతో ఆటో కొనిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చారు. ఒకటవ వార్డు మహిళలు రవాణా సౌకర్యం లేక మూడు బొమ్మల నుండి జమ్మి గద్దె వరకు కాలినడకన ప్రయాణించాల్సి వచ్చేది, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గమనించిన కోల భవాని అరుణ్ ఎన్నికల సమయంలో రవాణా సమస్యను తీరుస్తానని గ్రామస్తులకు మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం శనివారం రోజున కొత్త ఆటోను కొనుగోలు చేయడం జరిగింది ఆడవారికి ఏ సమస్య వచ్చినా ఒక కొడుకులా, తమ్ముడిలా అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ ఆటోను ప్రజల వినియోగం కోసం ప్రారంభించనున్నట్లు తెలిపారు. కేవలం ఎన్నికల హామీల వరకే పరిమితం కాకుండా, ఓడినా గెలిచినా ప్రజా సేవలో ఉంటానని సర్పంచ్ అభ్యర్థి కోల భవాని అరుణ్ నిరూపించారు.

# బాల పెల్లి లో గొర్రెలకు మేకలకు నట్టల మందు పంపిణీ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి 31 వరకు జరుగుతున్నటువంటి ఉచిత గొర్రెల మేకల నట్టల నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం రూరల్ బాల పెల్లి గ్రామంలో శనివారం 42 గొర్రెలకు 136 మేకలకు నట్టల మందు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గొర్రెల మేకల యందు నట్టలు కాకుండా ఎప్పటికప్పుడు నివారణకు చర్యలు తీసుకోవాలని గొల్ల కురుమ యాదవ రైతులకు సూచనలు అందజేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ రెడ్డి రత్న ఉపసర్పంచ్ గుంటి రవి వార్డ్ మెంబర్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ ఆఫీస్ సబార్డినేట్ అనిత గొల్ల కురుమ యాదవ రైతులు ఏగుర్ల రెడ్డి ఇరుమళ్ళ భీమయ్య మొగుళ్ల మల్లయ్య నరిమెట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల వార్త



# యువ సర్పంచ్ పనితీరుతో ప్రభావం

ఆకస్మిక తనిఖీలు, పారిశుద్ధ పనులపై

**శ్రద్ధ చూపిస్తున్న సర్పంచ్ ఏలమెట్ల హరీష్**

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం తర్వాత గ్రామ అభివృద్ధి పనులపై నిరంతర శ్రద్ధ కనబరుస్తున్న యువ సర్పంచ్ హరీష్. గ్రామానికి అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులను ప్రమాణస్వీకారం చేసిన రెండవ రోజే మట్టితో చదును చేపించి ప్రజల మన్ననలు పొందాడు. అదేవిధంగా శనివారం రోజున గ్రామంలో జరుగుతున్న పరిశుద్ధ పనులను మండల ఎంపిఓ మధుసూదన్ తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో ఆహార నాణ్యత పై పరిశీలనకు ఆకస్మికంగా తన పాలకవర్గంతో తల్లి వెళ్లి మధ్యాహ్న భోజనం పిల్లలతో కలిసి రుచి చూసి భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ విధంగా నిరంతరం గ్రామ అభివృద్ధి పై శ్రద్ధ కరుస్తూ పిల్లల ఆహార నాణ్యత పై శ్రద్ధ కనబరిచే సర్పంచ్ నవ యువ సర్పంచ్ ఒక యువకుడు సర్పంచ్ గా మారితే గ్రామాన్ని ఎలా మార్చగలడు దానికి నిదర్శనంగా యువ సర్పంచ్ హరీష్ నిలుస్తున్నాడని గ్రామ యువత పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పొగడ్తలతో ముంచేత్తరు. పాలకవర్గం ప్రమాణస్వీకారం చేసిన రోజు నుండే గ్రామంలో సమస్యలపై శ్రద్ధ కనబరుస్తూతనకు వీలైన సమస్యలను వెను వెంటనే చేపిస్తూ సర్పంచ్ అంటే ఇలా ఉండాలి యువకుడు సర్పంచ్ గా మారితే గ్రామ తలరాత ఎలా మారుద్ది ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్తులో బీర్పూర్ గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోవటం ఖాయమని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే సత్తా యువ సర్పంచ్ హరీష్ కు ఉందని గ్రామ యువకులు ప్రజలు పొగడ్తలతో ముంచేత్తుతున్నారు. గ్రామ అభివృద్ధి పనులలో తనిఖీ కార్యక్రమంలో భాగంగా యువ సర్పంచ్ హరిస్ తో పాటు ఉప సర్పంచ్ జితేందర్, మరియు వార్డు సభ్యులు మంద సుభాష్, పూదూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టుకు పోటెత్తిన సమ్మక్క భక్తజనం

మల్యాల,ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది, సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు కొండగట్టుకు చేరుకొని శ్రీ స్వామివారి దర్శనానికి బారులు తీరారు, దీంతో తెల్లవారుజాము నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వాహనాలలో కొండపైకి చేరడంతో ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడింది, అంతేకాకుండా కొండపైన వేలాదిగా భక్తులు రాకతో ఆలయ పరిసరాలన్నీ రద్దీగా మారాయి, ఆలయంలో శ్రీ స్వామి వారి దర్శనం కోసం సుమారు గంటసేపు క్యూ లైన్ లలో భక్తులు నిలబడ్డారు, లడ్డు ప్రసాదాలు, ప్రత్యేక దర్శనాల కౌంటర్ల వద్ద కూడా పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరారు, కాగా, భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ఈవో శ్రీకాంత్ రావు స్వయంగా ఆలయంలోనే ఉంటూ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు,

# పెరిగిన అత్యాచారాలు తగ్గిన నేరాలు

## సైబర్ నేరాల్లో ముందడుగు

## మహిళలకు భరోసానిచ్చిన పోలీసింగ్

## ఖీ.. తగ్గిన నేరాలు పెరిగిన రికవరీ!

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే పోలీసులు ఈ ఏడు నేరని యంత్రంలో కాస్త పై చేయి సాధించారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నేరాలు కూడా కొత్త పుంతలు తొక్కుతుండగా వాటికి అనుగుణంగా పోలీసులు కూడా సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నేర నియంత్రణ కోసం అదే స్థాయిలో కృషి చేస్తున్నారు. ఇరు వర్గాల రాజులు నేరస్తులకు నిరంతరం ఇస్తున్న కౌన్సిలింగ్ లతో నేరాల సంఖ్య తగ్గుముఖం పడుతున్నప్పటికీ మహిళలపై జరుగుతున్న నేరాల్లో కాస్త వెనుక పడ్డామని చెప్పుకోవచ్చు. మహిళలపై జరుగుతున్న అకృత్యాల సంఖ్య గణనీయంగా పెరగడం కొంత ఆందోళన కలిగించే విషయమే. ఏది ఏమైనప్పటికీ పోలీసులు ప్రజల భద్రత ప్రధాన ధ్యేయంగా ఈ ఏడు సమర్ధవంతంగా వెలువ నిర్వర్తించి కొత్త తరహా ప్రణాళికతో కొత్త ఏడాదిలో మరింత పై చేయి సాధించేందుకు కృషి చేస్తున్నారు. 2025 లో జరిగిన నేరాలు నియంత్రణ కు సంబంధించి వార్షిక నివేదికను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కమిషనర్ కేంద్రంలో మీడియాకు విడుదల చేశారు. కమిషనరేట్ విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం.. జిల్లాలో నేరాల రేటు గణనీయంగా తగ్గడమే కాకుండా, ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం మరింత పెరిగింది.

**నేర గణాంకాలు: తగ్గుముఖం పట్టిన క్రైమ్ గ్రాఫ్**

2024తో పోలిస్తే 2025లో మొత్తం నేరాల సంఖ్యలో 16.84 శాతం తగ్గుదల నమోదైంది. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు 5.18 శాతం, తీవ్రమైన నేరాలు 9 శాతం మేర తగ్గడం విశేషం. అయితే గత ఏడాదితో పోలిస్తే మహిళలపై జరిగిన అత్యా చారాలు పెరిగాయి. ఆస్తి సంబంధిత నేరాల్లో కేసుల ఛేదన 10 శాతం పెరగగా, పోగొట్టుకున్న సొత్తును తిరిగి రికవరీ చేయడంలో 24 శాతం వృద్ధిని పోలీసులు సాధించారు.

**సాంకేతికతతో చెక్: సైబర్ సెల్ సత్తా**

నేటి కాలంలో సవాలుగా మారిన సైబర్ నేరాలను ఎదుర్కోవడంలో కరీంనగర్ ఐటీ సెల్ , సైబర్ ఫోరెన్సిక్ లాబ్ అద్భుత ప్రతిభ కనబరిచాయి.

మొబైల్ రికవరీ: సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 500 మొబైల్ ఫోన్లను వెతికి పట్టుకుని బాధితులకు అందజేశారు.

**డిజిటల్ సాక్ష్యాలు:** కొత్త చట్టాల ప్రకారం ఖీఈసాక్ష ్యఖీ యాప్ ద్వారా క్షేత్రస్థాయి నుంచే పక్కా ఆధారాలను సేకరిస్తున్నారు.

డ్రోన్ నిఘా: గంజాయి సాగు, ఇసుక అక్రమ రవాణా , బహిరంగ మద్యపానాన్ని అరికట్టడానికి అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు."భరోసా" కల్పించిన పోలీసులు

మహిళల రక్షణ కోసం ఖీషీ టీమ్స్ఖీ కేవలం నిఘాకే పరిమితం కాకుండా 247 అవగాహన సదస్సులు నిర్వహించాయి. మహిళా పోలీసు సిబ్బందిని సాధికారత వైపు నడిపిస్తూ, వారికి మార్షల్ ఆర్ట్స్ (ఆత్మరక్షణ విద్య)లో శిక్షణ ఇచ్చారు. ఖీభరోసాఖీ కేంద్రం ద్వారా బాధితులకు కౌన్సెలింగ్ ఇవ్వడమే కాకుండా, 11 మంది బాధితులకు ప్రభుత్వ పరిహారం అందేలా కృషి చేశారు.

**శాంతిభద్రతలు ఎన్నికల నిర్వహ**

ఈ ఏడాది జరిగిన ఎంఎల్సీ ఎన్నికలు , గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా, ఎటువంటి హింసాత్మక ఘటనలు లేకుండా నిర్వహించడం పోలీసుల వ్యూహరచనకు నిదర్శనం. గతంలో మతపరమైన ఉద్రిక్తతలు ఉన్న ప్రాంతాల్లో ఖీపీస్ కమిటీఖీలు, సిసి కెమెరాల నిఘా, నిరంతర పెట్రోలింగ్ ద్వారా మత సామరస్యాన్ని కాపాడగలిగారు.

మాదక ద్రవ్యాల పట్ల ఉక్కుపాదం

ఖీడ్రగ్ ఫ్రీ కరీంనగర్ఖీ లక్ష ్యంగా 158 యాంటీ డ్రగ్ కమిటీలను విద్యాసంస్థల్లో ఏర్పాటు చేశారు. గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతూ 40 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, 74 మంది నిందితులను అరెస్ట్ చేశారు.

**ట్రాఫిక్ క్రమబద్ధీకర**

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఈచలాన్, స్పీడ్ గన్స్ , డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను పకడ్బందీగా అమలు చేశారు. ఈ ఏడాది 9,294 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం ద్వారా బాధ్యతారాహిత్యంగా వాహనాలు నడిపేవారికి తమదైన శైలిలో హెచ్చరించారు.

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ 2025లో కేవలం ఖిరియాక్టివ్ఖి (నేరం జరిగాక స్పందించడం)గా కాకుండా ఖిప్రోయాక్టివ్ఖి (నేరం జరగకుండా ముందే ఆపడం)గా వ్యవహరించింది. సిబ్బంది సంక్షేమం కోసం పదోన్నతులు, రివార్డులు అందజేస్తూనే, ప్రజల కోసం 24/7 అందుబాటులో ఉంటూ కరీంనగర్‌ను సురక్షి త నగరంగా తీర్చి దిద్దారు. వచ్చే ఏడాది పనితీరును మరింత మెరుగుపరుచుకుంటూ సైబర్ నేరాలు నియంత్రణ మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి నేర నియంత్రణ కోసం ముందుకు వెళ్తామని సిపి గౌషాలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపి వెంట అడిషనల్ డీసీపీలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




# సుందరగిరిలో ఎన్ఎస్ఎస్ శీతాకాల క్యాంపు ప్రారంభం

## సర్పంచ్ జంగ శిరీషరమణ రెడ్డి

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ ఎన్ఎస్ఎస్ యూనిట్ వారిచే ఏడు రోజులపాటు శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. శనివారం రోజున జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములై ఉండాలని, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా గ్రామాలకు సేవ చేసే అవకాశం లభిస్తుందన్నారు. పచ్చదనం పరిశుభ్రత, ఆరోగ్యం పైన అవగాహన, మూఢనమ్మకాలు, సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడటం వంటి కార్యక్రమాల ద్వారా సమాజ శ్రేయస్సు కు తోడ్పడాలని హితువు పలికారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆత్మీయ అతిథిగా విచ్చేసిన, ఎన్ఎస్ఎస్ ఇందిరాగాంధీ జాతీయ అవార్డు గ్రహీత సుంకోజి మనోహరాచారి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం యొక్క లక్ష్యాలను దానిలో పాల్గొనడం వలన విద్యార్థులకు ఒనగురే ప్రయోజనాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ను ఉత్తేజ పరచుటకై వారు ఆలపించిన గానం అందరిని ఆకట్టుకున్నది. కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామ అభివృద్ధిలో విద్యార్థులు జాతీయ సేవా పథకం ద్వారా భాగస్వాములు కావాలని కోరారు. మండల విద్యాధికారి వి పావని మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, సేవ వలన మనో వికాసం తో పాటు వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని తెలిపారు. గ్రామ మెడికల్ ఆఫీసర్ నిహారిక స్త్రీలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల గురించి వివరిస్తూ ఆ సమస్యల పట్ల వాలంటీర్లు గ్రామీణ స్త్రీలలో అవగాహన కల్పించాలని కోరారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి ఇందిర నైనా దేవి ఏడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల పట్టికను వివరించారు. అనంతరం వాలంటీర్లతో గ్రామ అభివృద్ధికి సమాజ శ్రేయస్సు కు పాటుపడుతామని డాక్టర్ బాలరాజు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడబోయిన రాజు, వార్డు మెంబర్లు వంతడుపుల దిలీప్, మంతెన ప్రియాంక, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.







# వైద్య సిబ్బంది నిరక్ష్యం వహిస్తే చర్యలు..

## జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజగోపాల్.. వెల్ది ప్రాథమికఆరోగ్య కేంద్రం తనిఖీ...

*మానకొండూర్, ప్రభాతవార్త,*

వైద్య సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్యం వహిస్తే శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజగోపాల్ సూచించారు. శనివారం మండల పరిధిలోని వెల్ది లక్షీ ్మపూర్, మానకొండూర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డిప్యూటీఎంహెచ్వో రాజగోపాల్ తనిఖీ చేపట్టారు. వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్యం వ్యవహరిస్తున్నారని ఇటీవల గ్రామస్తులు, సర్పంచ్ పాలకవర్గం ఆస్పత్రి ఎదుట ధర్నా చేసిన విషయం తెలిసిందే. గ్రామ సర్పంచ్ కి ఇచ్చిన హామీ మేరకు జిల్లా డిప్యూటీఎంహెచ్వో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనకి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల నిరక్ష ్యం వహించిన సిబ్బందికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్, డాక్టర్ సాయి ప్రసాద్, ఉప్పు రవీందర్, పాదం సందీప్, వీర్ల దిలీప్, ఎడ్ల సురేందర్, రవి, సిహెచ్ఓ రాజు నాయక్, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొండపల్కల్లో.. మోడీ గిఫ్ట్ సైకిళ్ల పంపిణీ..

*మానకొండూర్, ప్రభాతవార్త,*

దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మోడీ గిఫ్ట్ గా మానకొండూరు మండలంలోని కొండపల్కల ప్రభుత్వ హైస్కూల్లో సైకిలను మండల బిజెపి నేతలు శనివారం పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మాడ లతా తిరుపతిరెడ్డి, ఎంఈఓ మధుసూదనాచారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు మోడీ గిఫ్ట్ గా సైకిలను అందజేయడం గొప్ప విషయం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. శ్రీదేవి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి, జిల్లా నాయకులు అంబటి తిరుపతి రాజు, రంగు సంపత్ గౌడ్, శంకరాచారి, అడప రవి , వార్డ్ సభ్యుడు వాసాల భానుచందర్, తుమ్మల భూమేష్, గాజుల రాజు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు



# ప్రజాపాలనకు పట్టం కట్టిన హుజురాబాద్ ప్రజలు..

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్..

## మంత్రి పొన్నం చేతుల మీదుగా సర్పంచులకు ఘనంగా సన్మానాలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ప్రజా ప్రభుత్వంలో రెండు సంవత్సరాలలో అభివృద్ధిలో ఆకాశమంత ఎత్తు ఎదిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనకు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్‌ల ఎన్నికలలో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలతో పాటు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలు ప్రజాపాలనకు మరోసారి పట్టం కట్టడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రజాబలం పెరిగిందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్‌లలో 44మంది సర్పంచులు ఘన విజయం సాధించడంతో వారందరిని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి తీసుకెళ్లి మంత్రి పొన్నం చేతుల మీదుగా అందరికి ఘన సన్మానాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారయణ, కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్, హుజురాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ఐదు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు హజరైయ్యారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సబ్బండ వర్గాల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా నిర్దిష్టమైన ప్రణాళికలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని ఆశీర్వదించిన ప్రజలు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో గడిచిన రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువైందని ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు తీసుకువెళ్లడంలో నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆయన అనుచర ఘనం సఫలికృతం అయ్యారని మంత్రి పొన్నం అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక అడుగడుగున అడ్డుపడుతున్నారని, వారు అడ్డుపడ్డ అభివృద్ధి ఆగదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీని గుండెల్లో పెట్టుకుంటున్నారని వారి అభివృద్దే లక్ష్యంగా మరింత ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మంత్రి పొన్నం ప్రభకార్ సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి రాజకీయ పార్టీలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన నియోజకవర్గ ప్రజలు ప్రజాపాలన గుర్తించి కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులకు నిజమైన అమోద ముద్ర వేసారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ హర్షం వ్యక్తం చేసారు. హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడంతో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల చీకటి ఒప్పందం బట్టబయలైందని వారిద్దరు కలిసిన కాంగ్రెస్ విజయాన్ని ఆపలేకపోయారని ఒడితల ప్రణవ్ అన్నారు. రేపు రానున్న మున్సిపాలిటీ, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా మరింత చూపిస్తామని ఒడితల ప్రణవ్ శపథం చేసారు. ఈ కార్యక్రమంలో 44గ్రామాల సర్పంచులతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషం, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హజరైయ్యారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్లన్నపల్లి సర్పంచ్..

హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం హుజురాబాద్ కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా గెలిచినప్పటికి గ్రామంలో ప్రజలకు ఇచ్చిన అభివృద్ధి పనుల హామీలు నేరవేరాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితురాలినై కాంగ్రెస్ పార్టీలో గ్రామస్తుల కోరిక మేరకు తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సర్పంచ్ సరోజన వెల్లడించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేత ఒడితల ప్రణవ్ నాయకత్వాన్ని బలపరుస్తున్నానని, గ్రామ అభివృద్ధికి ఆయన హామీ ఇచ్చాడని తనకు ఓటు వేసిన గెలిపించిన ప్రజల సంక్షేమమే ముఖ్యమని సర్పంచ్ సరోజన అన్నారు. తనతో పాటు గ్రామంలోని పలువురు వార్డు సభ్యులు, పలువురు నాయకులు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## కేవికె ఆధ్వర్యంలో.. డ్రోన్ ద్వారా వరి విత్తనాలు విత్తడంపై ప్రయోగం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:


కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రకాషం కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డిపేట, సిర్సపల్లి గ్రామాలలోని రైతుల సమక్షంలో శాస్త్ర, సాంకేతిక పరంగా తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో విత్తనాలను విత్తే డ్రోన్‌లను శాస్త్రవేత్తలు రైతుల సమక్షంలో పరిశీలించడం జరిగింది. దీనిలో భాగంగానే హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి భూమిరెడ్డి, కృషి విజ్ఞాన వ్యవసాయ శాస్త్రవేత్త జె విజయ్‌లు డ్రోన్‌ల ద్వారా వరి విత్తనాలను చల్లే కార్యక్రమాన్ని రైతులకు ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ డ్రోన్‌ల ద్వారా నేరుగా వరి విత్తనాలు విత్తే పద్ధతిపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మారుత్ డ్రోన్ కంపెనీ వారితో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మూడు జిల్లాలో ప్రయోగాత్మకంగా డ్రోన్‌ల ద్వారా విత్తే కార్యక్రమాన్ని చేపట్టినట్లు శాస్త్రవేత్త విజయ్ తెలిపారు. దీని వల్ల రైతులకు ఎంత మేరకు లాభనష్టాలు ఉంటాయో ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ నోడల్ ఎజెన్సీగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. ఈ విత్తనాల విత్తే కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అనుష, రైతులు వెంకట్‌రెడ్డి, రమేష్, ప్రవీణ్, శ్రీకాంత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం...

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామానికి చెందిన భాషవేణి ఐలయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకొన్న ఆ గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి, ఉప సర్పంచ్ మండల రాజు, వార్డ్ సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం దహన సంస్కారాల కోసం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా గ్రామంలో అనివార్య కారణాల వలన ఎవరైనా మృతి చెందితే తమ పాలక వర్గం తరపున దహన సంస్కారాలకు తమ వంతు ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. వారి వెంట వార్డ్ సభ్యులు మండల ప్రశాంత్, మొటిక జమున, కనవేన ఐలయ్య, మండల గగన, మండల గట్టయ్య, ఉమ్మెత్తుల లత, గాజుల సదయ్య, పోతరవేణి రవి, కాగిత కొమురయ్య, మాజీ సర్పంచ్ విజయ్ తో పాటు తదితరులు ఉన్నారు.



హుజూరాబాద్ వార్త

## ప్రజా ఫ్రంట్ నాలుగవ మహా సభలను విజయవంతం చేయాలి

### -- గాదె ఇన్నయ్య ను వెంటనే విడుదల చేయాలి

### -- జిల్లా అధ్యక్షుడు

వీణవంక, ప్రభాత వార్త:

ఈనెల 28,29 న హైదరాబాద్ మహానగరంలో జరిగే తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాలుగవ మహాసభలను విజయ వంతం చేయాలని ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లా గౌడ్ పిలుపునిచ్చారు. వీణవంక మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాలుగవ మహా సభల కరపత్రాన్ని జిల్లా ప్రజా ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి అందాల అంజి, వీణవంక గ్రామస్థుల తో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమకారుడు, భారత్ బచావో జాతీయ నాయకుడు గాదె ఇన్నయ్య పై కేంద్ర ప్రభుత్వం అక్రమంగా ఉపా కేసు పెట్టి అరెస్టు చేయడాన్ని తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ జిల్లా కమిటి పక్షాన ఖండిస్తున్నామని, వెంటనే అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేశాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష సాధన ఉద్యమములో తెలంగాణ ప్రజా ఫ్రంట్ క్రియాశీల పాత్ర నిర్వహించిందని, మలిదశ ఉద్యమం సందర్భములో తెలంగాణ జనసభ, తెలంగాణ ఐక్య కార్యచరణ కమిటీగా, ఆ తర్వాత 2009 డిసెంబర్ ప్రకటన వచ్చి వెనుకకు వెళ్ళిన సందర్భములో 2010 అక్టోబర్ 9న అమరుడు గద్దర్, ఆకుల భూమయ్య ల ప్రజా స్వామిక ఉద్యమకారుల నేతృత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ గా ఆవిర్భవించిందన్నారు. ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణే లక్ష్యంగా పోరాడాలని, పార్లమెంట్ బిల్లు ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాధిస్తామని, అందుకోసం నిరంతర పోరాటం అవసరమని గుర్తించి, అనేక ఉద్యమ శక్తులను, సంఘాలను, విద్యార్థి ఉద్యమాలను ఏకతాటిపైకి తెచ్చి ఊరు, వాడ తిరిగి తెలంగాణ ఉద్యమాన్ని ముందు వరుసలో ఉండి నడిపిందన్నారు. అందుకోసం తెలంగాణ ప్రజా ఫ్రంట్, జనసభ నుండి మొదలు పెడితే తెలంగాణ రాష్ట్రం సహకారమయ్యే వరకు ఎందరో ప్రజా స్వామిక వాదులను ప్రభుత్వం హతమార్చిందన్నారు. హైదరాబాద్ లో జరిగే మహాసభలకు ప్రజలు, ప్రజా స్వామిక వాదులు, మేధావులు, రచయితలు పాల్గొని ప్రజా స్వామిక హక్కుల పోరాటంలో ముందు నడువలసిందిగా కోరాడు. ఈ కార్యక్రమంలో రామచందర్, అరవింద్, శంకర్, శివ కుమార్, లింగయ్య, భద్రయ్యతో పాటు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరలేదు, బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటా పచ్చునూర్ సర్పంచ్ పార్నంది కిషన్..

మానకొండూర్, ప్రభాతవార్త,

తను కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని పలు పత్రికల్లో, సోషల్ మీడియాలో వచ్చే వాటిని నమ్మ వద్దని పచ్చునుర్ గ్రామ సర్పంచ్ పార్నంది కిషన్ శనివారం ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మండలంలోని పచ్చునూర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అందరం కలిసి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలవడానికి వెళితే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వస్తున్న ఆరోపణలు తప్పు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని సర్పంచ్ కిషన్ గ్రామస్తులకు తెలిపారు.



# శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా ముందుకు సాగాలి

**-రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి**

**-పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి**

**-పెద్దపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిసిపి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా ముందుకు సాగాలని పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి సూచించారు. పెద్దపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని డిసిపి రాంరెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం రికార్డు, ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్‌లను పరిశీలించారు. సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్‌ను, పెండిరగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో, ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఎస్‌ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. రికార్డులను పరిశీలించి, పెండిరగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. సర్కిల్ శాంతిభద్రతల పరిరక్షణ, గ్రామాల్లో పెట్రోలింగ్, డయల్ 100 ఫిర్యాదులపై సత్వర స్పందన వంటి



విషయాలపై డిసిపి సిఐ ప్రవీణ్ కుమార్‌ని అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు, వివిధ సామాజిక అంశాలపై, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సి సి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు, రూరల్ ఎస్ఐ మల్లేశం తదితరులున్నారు.

# నాణ్యత ప్రమాణాలతో బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**-ఎమ్మెల్యే విజయ రమణారావు**

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



నాణ్యత ప్రమాణాలతో బీటీ రోడ్ నిర్మాణం చేపట్టాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు మండలం, లోని పెద్దరాత్ పల్లి, మీర్జాంపేట గ్రామాల్లో సమ్మక్క, సారలమ్మల గద్దెల వరకు నూతన బిటి రోడ్డు నిర్మాణ కోసం 2 కోట్ల 55 లక్షల రూపాయలతో శనివారం శంకుస్థాపనలు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చినప్పుడు ప్రజల కోరిక మేరకు బిటి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ కి కట్టుబడి పనిచేశాననిఆయనఅన్నారురైతులు పంటల మార్పిడిపైశ్రద్ధచూపాలన్నారు. అలాగే,రసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. దీనివల్ల పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శైలజ సదానందం మార్కెట్ చైర్మన్ రామిరెడ్డి తిరుపతిరెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సాయ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన్న వీణ న సదయ్య పలు గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## అన్ని రంగాల్లో రజకులు రాణించాలి

**-వార్డు సభ్యులుగా గెలిచిన రజక కులస్తులకు సన్మానం**

**-రజక సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగెల్లి సాంబయ్య**

రామగిరి, ప్రభాతవార్త:



అన్ని రంగాల్లో రజకులు రాణించాలని రజక సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగెల్లి సాంబయ్య అన్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్లుగా గెలిచిన రజక కులస్తులకు రామగిరి మండల రజక సంఘం అధ్యక్షులు ధర్మల జారయ్య ఆధ్వర్యంలో రామగిరి మండల కేంద్రంలోని ఎఐటియుసి భవన్‌లో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులుగా ఎన్నికైన రజక కులస్తులు మాదాసి శ్రీనివాస్, పున్నం మణితేజ, మైలారం అనిల్, రాజబాబులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వారి ఎన్నిక పట్ల హర్షం ప్రకటించారు. రాజకీయంగా రజకులు చైతన్యవంతులై మరింత ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు పున్నం సమ్మయ్య, రామగిరి మండల సలహాదారు కొలిపాక ఐలయ్య, టౌన్ ఉపాధ్యక్షులు చెలికట్ల మల్లేష్, రత్నాపూర్ గ్రామ రజక అధ్యక్షులు ధర్మల సంజీవ్ కుమార్, నాయకులు ధర్మల శంకర్, నల్లూరి లింగయ్య, ఏదుల సదయ్య, దురిశెట్టి రవీందర్, ధర్మల చిన్న భూమయ్య, ముస్కె రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## *కస్తూరిబాలో మంచినీటి సమస్యను తీరుస్తా*

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



భూపతిపూర్ కస్తూరి బా బాలికల విద్యాలయం, వసతి గృహంలో మంచినీటి సౌకర్యాన్ని త్వరలో తీర్చి విద్యార్థులకు సమస్యను తొలగిస్తాననిపెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. 20 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఆదనపు తరగతి గది, వాష్రూమ్స్ ను శనివారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రత్యేక అధికారి స్వప్న తో పాటు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులు చేరేందుకు వారి తల్లిదండ్రులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మండలంలో ఉన్న కస్తూరిబా పాఠశాల నియోజకవర్గంలోని ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. పాఠశాలలో చదువుతున్న 360 మంది విద్యార్థులకు అన్ని రకాల వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని విద్యార్థులు 10, 12వ తరగతిలో చక్కటి ఫలితాలను తీసుకువచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, భూపతిపూర్ సర్పంచ్ పోచంపల్లి చిన్నయ్య, శ్రీ రంగారావు, తిరుమలరావు, నామని రాజిరెడ్డి, వీర గోని రమేష్ గౌడ్, చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, కవిత విజయేందర్ రెడ్డి, లతోపాటు ఉపాధ్యాయినీలు, విద్యార్థినిల తోపాటు పలువురు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## రాష్ట్ర స్థాయి పోటీలకు రైజింగ్ సన్ విద్యార్థి

పెద్దపల్లి, ప్రభాతవార్త:




రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు పెద్దపల్లి లోని రైజింగ్ సన్ విద్యార్థి ఫైజాన్ ఎంపిక య్యాడు. ఈ నెల 7న గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో ఈ నెల 27, 28, 29 తేదీలలో మెదక్ జిల్లా మనోహరాబాద్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి కైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి ఫైజాన్‌ను పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయుడు హకీమ్ ఖాన్ అభినందించారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న జిఎంకు ఆత్మీయ సన్మానం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణిలో 40 సంవత్సరాల పాటు సేవలందించి ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు దంపతలను ఓసిపి 1లో ప్రాజెక్ట్ ఉద్యోగులు శనివారం ఆత్మీయంగా సన్మానించారు. ఓసిపి 1 ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫాంటింగ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో జిఎం దంపతులకు ఓసిపి 1 ఉద్యోగులు, అధికారుల సంఘం, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, టిబిజికెఎస్ నాయకులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందించి ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మేనేజర్ కబెరి రమేష్, అధికారులు ఉదయ్ భాస్కర్, బొంకూరి మోహన్, సాయి స్వరూప్, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ డిటి రావు, ఐఎన్‌టియుసి నాయకులు శ్రీనివాసరావు, జక్కుల దామోదర్ రావు, కిషన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కిషన్, సదానందం, జక్కుల చంద్రయ్య, ప్రవీణ్ రెడ్డి, నాగరాజు, నరేష్, శ్రీనివాస్, కుమారస్వామి తదితరులున్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం ఆదివారంపేటకు ఉట్ల సతీష్ మరణించగా శనివారం ఆయన అంతిమయాత్రలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ముందుగా సతీష్ భౌతిక కాయాన్ని ఆయన సందర్శించి, పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ మైదం కుమార్ తదితరులున్నారు.



# సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ధ్యావ అనంతరెడ్డి

రామడుగు ప్రభాతవార్త,

రామడుగు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మండల పరిధిలోని లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ ద్యావ అనంతరెడ్డి గౌరవ అధ్యక్షులుగా వీర్ల నర్సింగరావు, ప్రదాన కార్యదర్శిగా మ్యాకల మహేశ్వరి, ఉపాధ్యక్షులుగా గునుకోండ శైలజ, యండి మోయిజ్ , కార్యదర్శులుగా నునుగొండ అంజలి, కడారి రాజేష్, కోశాదికారిగా శనిగరపు అంజన్ కూమార్, కార్యవర్గ సభ్యులుగా కత్తి సమత, వేల్పుల మల్లేషం, గాదే మదుకర్ రెడ్డి, బత్తిని భవాని, జాడి శారద,బీమ యశోద లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మండలంలోని పలువురు సర్పంచ్లు సమావేశమై ఆయన ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తీర్మాణించారు. ఈ సందర్భంగా నూతనంగా



ఎన్నికైన అనంతరెడ్డి గారు మాట్లాడుతూ మండల పరిధిలోని సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్లది క్రీయశీలక పాత్ర అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఈసందర్భంగా ఆయన ఎన్నికకు సహకరించిన సర్పంచ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి సమావేశానికి అల్గి చైర్మన్ ఉప్పుల ఆంజని ప్రసాద్, మాజీ జడ్పిటిసి ఒంటెల మురళీకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ హరీష్ బిజెపి నాయకులు మేకల ప్రభాకర్ యాదవ్, మాజీ ఎంపీపీ మామిడి తిరుపతి తదితరుల పాల్గోన్నారు.

## చొప్పదండి వార్త

## సమస్యల పరిష్కారంలో సర్పంచులు ముందుండాలి

మల్యాల ,ప్రభాతవార్త



గ్రామాలలో గెలిచిన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, శనివారం కరీంనగర్ ఇందిరా భవన్ లో జరిగిన కార్యక్రమంలో మల్యాల మండలంలో ఇటీవల గెలిచిన సర్పంచ్ లను ఆయన సన్మానించారు, గ్రామాల అభివృద్ధి సంక్షేమంపై గ్రామపంచాయతీలకు ప్రభుత్వం సహకరిస్తుందని, గెలిచిన సర్పంచులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పాటుపడి, గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించాలని సూచించారు,

కాగా, మల్యాల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా నూకపల్లి సర్పంచ్ చెవుల మద్ది శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు, ఉపాధ్యక్షులుగా మరాఠీ సంధ్యారాణి , వకులాభరణం మోర్య, ప్రధాన కార్యదర్శిగా జంగిలి హనుమంతు సహాయ కార్యదర్శిగా గుర్రం విజయ్, కోశాధికారిగా బలుమూరి పాపారావు కార్యవర్గ సభ్యులుగా ఇట్టి రెడ్డి శ్వేత, మెట్పల్లి లతా గ్యాదం కుమార్, పేదల కరుణ సంఖ్య అంజలి సంకుర్తి తిరుపతి నడిపి మల్లేశం లను ఎన్నుకున్నారు, నూతన ఫోరం సభ్యులను కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం అభినందించి సన్మానించారు,

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఏఈ

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన మేకల లచ్చవ్వ గత కొద్ది రోజుల కిందట మృతి చెందగా మృతురాలి కుమారుడు మేకల శ్రీనివాస్ ను చొప్పదండి విద్యుత్ శాఖ ఏ ఈ చంద్రయ్య పరామర్శించారు ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సానుభూతి తెలిపారు మనోధర్యంతో ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## రత్నసాగర్ కోచింగ్ సెంటర్లో ట్యూషన్లు ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని రత్నసాగర్ నవోదయ ఐఐటి కోచింగ్ సెంటర్ లో ట్యూషన్లను ప్రారంభించినట్లు రత్నసాగర్ కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకులు భక్తు సాగర్ తెలిపారు తమ కోచింగ్ సెంటర్ ప్రారంభంలోనే నవోదయలో రెండు సీట్లను సాధించామని తెలిపారు జనవరి నుండి సాయంత్రం పూట అన్ని క్లాసులకు ట్యూషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు నవోదయ లో 9వ తరగతి ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారని ఆ విద్యార్థులకు కూడా కోచింగ్ అందిస్తామని తెలిపారు గురుకుల విద్యార్థులకు కూడా కోచింగ్ సౌకర్యం ఉందని తెలిపారు విద్యార్థులు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు చెప్పండి పట్టణంలోని కేడీసీసీ బ్యాంకు పైన తమ కోచింగ్ సెంటర్ ఉందని పేర్కొన్నారు విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ను అందిస్తామని తెలిపారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు

## సర్పంచ్ ల సమస్యల సాధనకు సేవలందిస్తా

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం నూకపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన రిటైర్డ్ ఆర్మీ జవాన్, యువకుడు, చెవులమద్ది శ్రీనివాస్ (ఆర్మీ శ్రీను) శనివారం మల్యాల మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా కూడా ఎన్నికయ్యారు, గ్రామ అభివృద్ధి ప్రజలకు సేవ ఆకాంక్షతో ఎన్నికల బరిలో పోటీ చేసి ఘన విజయం సాధించిన శ్రీనివాస్ సంచలనం సృష్టించగా, మండల సర్పంచుల ఫోరం కు కూడా అధ్యక్షులుగా ఎన్నిక కావడం విశేషం,!, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడమే కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారం కు నిరంతరం అందుబాటులో ఉంటూ కృషి చేస్తానన్నారు, అంతేకాకుండా తనపై నమ్మకం తో అప్పగించిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వహించి, ప్రజల కోసం గ్రామాల అభివృద్ధికి సర్పంచులకు అందుబాటులో ఉంటూ, సమస్యలపై సమిష్టిగా కృషి చేస్తానని అన్నారు, తన నియామకానికి సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మండల కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనంద రెడ్డి, ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, ముత్యాల రామలింగారెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, మండల సర్పంచ్లందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు,

## భక్తులు మర్చిపోయిన హ్యాండ్ బ్యాగ్ ను అప్పగించిన పోలీసులు

మల్యాల , ప్రభాతవార్త




ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయంలో శనివారం దైవదర్శనం చేసుకున్న సిద్దిపేట జిల్లా కు చెందిన నల్ల శ్రీకాంత్, దీపిక దంపతులు కూల్ డ్రింక్స్ షాప్ వద్ద కూర్చొని వాటర్ తాగి, తమ వెంట ఉన్న హ్యాండ్ బ్యాగ్ ను మర్చిపోయారు, అదే సమయంలో అట్టి షాపు వద్ద దంపతులిద్దరిని గమనించిన అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, హోంగార్డ్ ఎల్లయ్య లు గమనించి వారు మర్చిపోయిన హ్యాండ్ బ్యాగ్ సమాచారాన్ని వెంటనే మైక్ ద్వారా అనౌన్స్ చేశారు, అట్టి హ్యాండ్ బ్యాగ్ లో తులం బంగారం, రెడ్మీ సెల్ ఫోన్ నగదు 13700 ఉండగా, మైక్ ద్వారా సమాచారం తెలుసుకున్న సదరు దంపతులు అవుట్ పోస్టు కు చేరుకోగా, అన్ని వివరాలు తెలుసుకొని అట్టి బ్యాగ్ అందజేసినట్లు ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ తెలిపారు,

## కొండగట్టుకు పోటెత్తిన సమ్మక్క భక్తజనం



మల్యాల, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది, సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు కొండగట్టుకు చేరుకొని శ్రీ స్వామివారి దర్శనానికి బారులు తీరారు, దీంతో తెల్లవారుజాము నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వాహనాలలో కొండపైకి చేరడంతో ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడింది, అంతేకాకుండా కొండపైన వేలాదిగా భక్తులు రాకతో ఆలయ పరిసరాలన్నీ



రద్దీగా మారాయి, ఆలయంలో శ్రీ స్వామి వారి దర్శనం కోసం సుమారు గంటసేపు క్యూ లైన్ లలో భక్తులు నిలబడ్డారు, లడ్డు ప్రసాదాలు, ప్రత్యేక దర్శనాల కౌంటర్ల వద్ద కూడా పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరారు, కాగా, భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ఈవో శ్రీకాంత్ రావు స్వయంగా ఆలయంలోనే ఉంటూ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు,

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ ఉప సర్పంచ్

రామడుగు ప్రభాతవార్త,



రామడుగు మండలం రుద్రారం గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన భీమ యశోద , ఉప సర్పంచు బండారి పర్శారాములు , వార్డ్ సభ్యులు అనుపురం తిరుపతి భీమ గంగా లు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధి కి ప్రజా సేవకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు డిసిసి అధ్యక్షులు చెప్పండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. ఈకార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ , మాజి సింగిల్విండో చైర్మన్ మురళి కృష్ణ రెడ్డి , రాష్ట్ర సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు ఉప్పు అంజనిప్రసాద్ కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు మార్కెట్ కమీటి డైరక్టర్ వేణుగోపాల్ నాయకులు భువన్ గౌడ్ ,రంగు గోపాల్ శ్రీనివాస్, అనుపురం సంజీవ్, భీమ అరున్, విజయ్, సాయి కూమర్, అనిల్, గణేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి : ఎమ్మెల్యే మేడిపల్లి



గంగాధర,ప్రభాత వార్త :

మండలంలోని ఆచంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఆరే తేజశ్రీ రాజశేఖర్, చిన్న ఆసంపల్లి సర్పంచ్ గుడి రజిని ప్రవీణ్ రెడ్డి,ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కరీంనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో సర్పంచులకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని గుర్తు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు

# జీవో 252 జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాయడమే

◆కొత్త నిబంధనలతో అక్రిడిటేషన్ పొందే అవకాశం కోల్పోతున్న క్షేత్ర స్థాయి జర్నలిస్టులు

◆జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం కాలయాపన సహించబోం

◆టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా

◆కలెక్టరేట్ ఎదుట 100 మంది జర్నలిస్టులతో భారీ నిరసన



వేములవాడ, ప్రభాతవార్త:




జీవో 252 జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాయడమేనని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజె హెచ్ 143) జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా అన్నారు. జీవో 252ను నిరసిస్తూ శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వద్ద ఛలో కలెక్టరేట్ ఎదుట 100 మంది జర్నలిస్టులతో భారీ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో 252 జర్నలిస్టుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉందన్నారు. ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనల వల్ల క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న మెజారిటీ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశాన్ని కోల్పోతారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో జర్నలిస్టులు తమ ప్రాణాలను, ఉద్యోగాలను ఫణంగా పెట్టి పోరాడారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టు సమాజంపై నేటి ప్రభుత్వం కక్ష గట్టడం సమంజసం కాదన్నారు. ప్రజా పాలన కొనసాగిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా ఈ జీవోను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం కాలయాపన విధానం సరైంది కాదన్నారు. 252 జీవోను సవరించాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం సత్వర చర్యలు తీసుకోవాలని, లేకపోతే యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్‌ల నేతృత్వంలో భారీ ఆందోళన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ అధికారికి వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రానిక్ మీడియా టెమ్జు అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీం, గౌరవ సలహాదారులు రాపల్లి సంతోష్‌లతోపాటు వివిధ మండలాల ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గం, యూనియన్ నాయకులు, సుమారు 100మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఎన్నికైన బీజేపీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు సన్మానం

-సత్కరించిన రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేశ్

-మాజీ అధ్యక్షులు జక్కుల తిరుపతి సైతం

నిర్వహించడంతో బయటపడ్డ విభేదాలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ నుండి పోటీ చేసి ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లకు భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేశ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా బూరుగుపల్లి పరమేశ్ మాట్లాడుతూ గత ఎన్నికలతో పోలిస్తే రూరల్ మండల గ్రామాల్లో బిజెపి మరింత బలోపేతం అయిందని అన్నారు. ప్రతి గ్రామంలో సర్పంచ్ వార్డ్ మెంబర్లను గెలిపిం చుకోవడానికి కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేలా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట గ్రామ సర్పంచ్ జంకె మధు, బొల్లారం సర్పంచ్ సండేసారీ సౌజన్య మల్లికార్జున్, అర్చనపేట ఉపసర్పంచ్ దానే తిరుపతి, నమిలిగుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ, వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు మండల ఇన్చార్జ్ బండ మల్లేశం, గోపి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య, కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇన్చార్జులు నందగిరి రాహుల్ గౌడ్, మందా రాజేందర్, గోపు ప్రవీణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ చింతకుంట గౌతమ్,బూత్ అధ్యక్షులు



నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మాజీ అధ్యక్షులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో ...**

నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డ్ మెంబర్లకు రూరల్ మండల మాజీ అధ్యక్షులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో చెక్కపల్లిలో సన్మానం చేశారు. కాగా శనివారం రూరల్ మండలం మాజీ అధ్యక్షులు జక్కుల తిరుపతి ప్రస్తుత అధ్యక్షులు, బురుగుపల్లి పరమేష్ ఒకేసారి నూతన సర్పంచులకు సన్మానం కార్యక్రమం నిర్వహించడంతో గ్రూప్ రాజకీయాలు మరోసారి బయటపడ్డాయి.పార్టీ లైవ్ తప్పి గ్రూప్ రాజకీయాలు చేస్తున్నారని కార్యకర్తలు వేములవాడ పట్టణ ఇంఛార్జీ బండ మల్లేషం ముందు ఆవేదన చేశారు.పార్టీ నాయకులే గ్రూప్ రాజకీయాలు చేస్తున్నారని, తమలాంటి కార్యకర్తలను గందరగోళంలో పడేస్తున్నారన్నారు.ఈ విషయంపై అధిష్టానానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించు కోవడంలేదని ఆరోపించారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గంను శనివారం రోజున ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎలిగేటి సూర్యకిరణ్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షుడిగా ఎలిగేటి ప్రదీప్ ప్రధాన కార్యదర్శిగా ఆకుల గంగాధర్,కోశాధికారిగా పోగుల మోహన్, సలహాదారుడిగా తుమ్మనపల్లి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎలిగేటి సూర్య కిరణ్ మాట్లాడుతూ... పాత్రికేయుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నూతన మండలంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంతో పాటు పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలల కోసం కృషి చేస్తామన్నారు.అనంతరం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్‌సభ్యులు నంద్యాడపు అంజయ్య,బింగిశెట్టి వెంకటేష్, కుర్మచలం సత్యనారా యణ, సుడిగేపు పరుశురాం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

-నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్

చందుర్తి ప్రభాతవార్త:



వేములవాడ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని వేములవాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాత నవీన్ ( లడ్డు) అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు పట్టుదలతో పని చేయాలన్నారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ (ఐవైసీ) యాప్ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కౌడగాని వెంకటేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతపురి బాలు నియోజ కవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోఆర్డినేటర్లు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడ అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా మండల పూజ

వేములవాడ టౌన్,ప్రభాతవార్త:



వేములవాడ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో మండల పూజ ఘనంగా నిర్వహించారు.ఉదయం అయ్యప్ప స్వామి వారికి అభిషేకములు, 108 అష్టోత్తర కలశ పూజలు, స్వామి వారికి మహన్యాసక పూర్వ రుద్రాభిషేకాలు నిర్వహించారు. గోపూజతో పాటుగా, గణపతి హోమం,పూర్ణహుతి, అయ్యప్ప స్వామి వారికి ఒక లక్ష పుష్ప అలంకరణ పూజ కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు భిక్ష కార్యక్రమం సాయంత్రం ఆలయంలో మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దేవరాజు యశ్వంత్ తోపాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పక కలిగి ఉండాలి

-చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

చందుర్తి ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పక కలిగి ఉండాలని చందుర్తి సిఐ, వెంకటేశ్వర్లు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో శనివారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు లేని, డ్రైవింగ్ లైసెన్స్ లేని యజమానులకు జరిమానా విధించి వదిలిపెట్టారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని వాహనదారులకు సూచించారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు

**-ప్రభుత్వ దవాఖానలో క్లిష్టమైన అర్థోస్కోపిక్ వైద్యం**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**-వైద్యులకు ఎమ్మెల్యే అభినందనలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తెలిపారు. పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామానికి చెందిన 51 సంవత్సరాల వ్యక్తి గత కొంతకాలంగా తీవ్రమైన భుజం నొప్పితో బాధపడడంతో ఆ వ్యక్తికి పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్‌కి సూచించగా క్లిష్టతరమైన ఈ సర్జరీని ఆర్థోస్కోపిక్ సర్జన్ ద్వారా అధునాతన పద్ధతిలో సర్జరీ చేయించడం జరిగిందని తెలిపారు. ఈ సర్జరీ చేయించడానికి ప్రైవేటు ఆసుపత్రిలో దాదాపు రెండు లక్షల వరకు ఖర్చు అవుతుందని, ఈ సర్జరీని పెద్దపల్లి జిల్లాలోనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మొట్టమొదటిసారిగా చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ సర్జరీలో పాల్గొన్న వైద్యులు డాక్టర్ శశికాంత్, ఆర్థోస్కోపిక్ సర్జన్, డాక్టర్ వినయ్, డాక్టర్ భవానిలను ఎమ్మెల్యే అభినందించారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన 26 సంవత్సరాల నిండు గర్భిణి మహిళ కవల పిల్లలతో పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రికి పురుటి నొప్పులతో రావడంతో ఆ మహిళకు ఆసుపత్రిలో అన్ని రకాల పరిక్షలు చేయించడం జరిగింది. ఈమెకు రక్త పరీక్షలో రక్తకణాలు 50 వేలుగా ఉన్నట్టుగా నిర్ధారించడం జరిగింది. అలాగే సదరు మహిళకు హై బిపి డా ఉండటం మూలంగా చేయబోయే ఆపరేషన్ క్లిష్టంగా ఉంటుందని అని డాక్టర్లు



తెలియజేయగా ఈ క్రమంలో కొత్తపల్లి సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ వెంటనే ఆ మహిళ ఆరోగ్య పరిస్థితిని తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. దీంతో ఆ గర్భిణీ మహిళకు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలోనే ఆపరేషన్ చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ సూచించగా, వెంటనే స్పందించిన సూపరింటెండెంట్ ఆ గర్భిణి మహిళకు అత్యవసంగా శస్త్రచికిత్స చేయించారని తెలిపారు. ఆపరేషన్ చేసిన వైద్య బందం డాక్టర్ మిరాజ్ ఫాతిమా, డాక్టర్ భవాని పుట్టిన కవల పిల్లలను ఎస్ఎన్‌సిఎలో అడ్మిట్ చేయడం జరిగిందని, తల్లిని ఐసియూలో ఉంచి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. అదేవిదంగా రక్తకణాలు డా ఎక్కించి వారిని ప్రాణాపాయం నుండి తప్పించడం జరిగిందన్నారు. ఈ రెండు సర్జరీలు చేసిన వైద్య బందాలను, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ .శ్రీధర్‌ని ఎమ్మెలల్యే అభినందించారు. ఇలాంటి ఎన్నో రకాల క్లిష్టతరమైన ఆపరేషన్లు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్నందున పెద్దపల్లి జిల్లా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని సేవలను ఉపయోగించుకోవాలన్నారు.

# ముక్కోటి ఏకాదశికి రాముని గుండాల కొండపై వైభవోపేత వేడుకలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాముని గుండాల కొండపై స్వయంభూవుగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ద్విదశాబ్ద ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలు ఈ నెల 30న భక్తిశ్రద్ధల మధ్య జరుగనున్నాయి. ఉదయం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం, సుదర్శన హోమం, శ్రీదేవి-భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఏకాదశి వ్రతం ఆచరించే భక్తులకు ప్రత్యేక ప్రసాద వితరణ, మిగతా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. చారిత్రక నేపథ్యంఇతిహాస ప్రాముఖ్యత గల రాముని గుండాల కొండకు ఘనమైన చరిత్ర ఉంది. త్రేతాయుగంలో శ్రీరాముడు దండకారణ్యంలో సంచరించిన సమయంలో ఈ కొండపై నడయాడినట్లు పురాణ కథనాలు చెబుతున్నాయి. కొండపై నీటితో నిండిన గుండాలుండటంతో 'రాముని గుండాలు'గా, ఆ పేరుతోనే రామగుండంగా ప్రసిద్ధి చెందింది. ఈ పేరుతోనే ప్రాంతంలోని పరిశ్రమలు, సంస్థలు గుర్తింపు పొందాయి. ఈ కొండపై సుమారు 20 ఏళ్ల క్రితం పశువుల కాపరుల ద్వారా చెట్ల పొదల మధ్య లోతైన బండరాళ్లలో స్వయంభూవుగా శ్రీ వేంకటేశ్వర స్వామి వెలిసినట్లు స్థానికులు చెబుతున్నారు. అప్పటి నుంచి భక్తుల కోరికలు నెరవేరుతుండటంతో స్వామివారికి శాశ్వత ఆలయ నిర్మాణం కొనసాగుతోంది. భక్తుల విశ్వాసంపిలిస్తే పలికే దైవంగా పేరొందిన ఈ స్వామివారి దర్శనానికి తిరుపతి వెళ్లలేని అనేక మంది భక్తులు తరలివస్తున్నారు. తలనీలాలు, ముడుపులు కట్టడం, సంతానం కలిగిన తరువాత తులాభారం నిర్వహించడం వంటి మొక్కులు ఇక్కడ విరివిగా జరుగుతున్నాయి. స్వామి సన్నిధికి పలువురు మహానుభావులు కూడా వచ్చి తమ శక్తి మేర సేవలు అందిస్తున్నారు. కార్యక్రమాల వివరాలుఉదయం 6.00 నుంచి 8.30 వరకు: అభిషేకం, అర్చన, విష్ణు సహస్రనామ పారాయణం, ఉత్తర ద్వార దర్శనంఉదయం 9.00 గంటలకు: శ్రీ సుదర్శన హోమంఉదయం 10.30 గంటలకు: ఐదుగురు వేద పండితులచే శ్రీదేవి-భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అనంతరం ఉత్సవ విగ్రహాలతో కొండపై పల్లకీ సేవ, కోలాటాలతో ఊరేగింపుభక్తుల సౌకర్యాలుముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఘాట్ రోడ్డును వాహనాలకు అనుకూలంగా తీర్చిదిద్దారు. మండపానికి కొత్త సిమెంట్ రేకులు ఏర్పాటు చేయగా, ఆలయాన్ని రంగులద్దడం ద్వారా నూతన శోభను తీసుకొచ్చారు. త్రాగునీటి సదుపాయం, సౌర దీపాలు, భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. రవాణా సౌకర్యంగోదావరిఖని నుంచి అబాది-రామగుండం మార్గంలో కుడివైపు రాముని గుండాల వద్ద నుంచి కొండపైకి మట్టి ఘాట్ రోడ్డు ఉంది. అదేవిధంగా ఉదయం 8.00, 8.30 గంటలకు గోదావరిఖని నుంచి కొండ వరకు ఆర్టీసీ బస్సులు కూడా అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేకంగా అభిషేకం, శ్రీనివాస కళ్యాణోత్సవంలో పాల్గొనదలచిన భక్తుల నుంచి ఎలాంటి ప్రత్యేక రుసుము లేదని, మంగళహారతి, పూజాసామగ్రితో తమకు తోచినంత సమర్పించవచ్చని ఆలయ కమిటీ వెల్లడించింది. ఈ మహోత్సవాలను కనులారా వీక్షించేందుకు భక్తులు కుటుంబ సమేతంగా తరలిరావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# సింగరేణి ఆర్జీ 2 జిఎంకు టిబిజికెఎస్ వినతి



యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సమస్యలపై సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్యకు టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు. గోదావరిఖని నుంచి 8వ కాలనీ వరకు గల రోడ్డుకు వెంటనే మరమ్మత్తు చేయాలని, అదేవిధంగా రోడ్డును రెండువైపులా విస్తరించాలని కోరారు. రోడ్డు సరిగాలేక డ్యూటీకి వచ్చే కార్మికులకు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాలనీలోని అంతర్గత రోడ్లను కూడా వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐ.సత్యం, బేతి చంద్రయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## పెరిక కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా అల్లం తిరుపతి

ముత్తారం, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర పెరిక (పురగిరి క్షత్రియ) కుల సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అల్లం తిరుపతి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్రం శెట్టి ముత్తయ్య, ప్రధాన కార్యదర్శి కర్రె సురేందర్ అల్లం తిరుపతిని జిల్లా ఉపాధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అల్లం తిరుపతి మాట్లాడుతూ తనను జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి ముత్తయ్య, ప్రధాన కార్యదర్శి కర్రె సురేందర్‌కు, సహకరించిన గౌరవ అధ్యక్షులు లక్కారసు ప్రభాకర్ వర్మలకు కృతజ్ఞతలు తెలిపారు. పెరిక కుల సంఘం బలోపేతానికి, పెరిక కులస్తుల సమస్యల పరిష్కారం కోసం సంఘంలో ముందుండి పోరాడుతానని అన్నారు.

## రాష్ట్రస్థాయి చేతి రాత పోటీలకు ఎంపికైన జూపిటర్ విద్యార్థులు

జూలపల్లి,ప్రభాతవార్త:




అక్షర పౌండేషన్ వారు ఈ నెల 15న నిర్వహించిన చేతి రాత పోటీల ఫలి తాలు శనివారం రోజున విడుదల చే శారు. లూసీ డా విధానంలో రాసే ఈ చేతిరాత పోటీలలో జూలపల్లి మండలం జూపిటర్ పాఠశాల నుండి జి.హన్విత 9వ తరగతి, కె. అన్విత సాయి 6 వ తరగతి విద్యార్థులు ఎంపికై ఫిబ్రవరి 14న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి తెలియజేశారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జీవితంలో చేతిరాత ప్రాముఖ్యత చాలా ముఖ్యమైందని అందరూ చాలా బాగా రాసి పిల్లలు తమ ఔనత్యాన్ని చాటుకోవాలని వివరిం చారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సన్మానించారు. పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలియజేశారు.

## బాధితునికి సర్పంచ్ పరామర్శ

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం కల్వచర్లకు చెందిన మెడగోని శ్రీనివాస్ గత 5 నెలల క్రితం ప్రమాదానికి గురయ్యాడు. బాధితున్ని సర్పంచ్ రేండ్ల శారద కుమార స్వామి శనివారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సైండ్ల నారాయణ, వారి కుమారుల సహకారంతో బాధితునికి నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్, కూడిది వేణు, రొడ్డ విజయ్, జాపతి శేఖర్, సైండ్ల సత్యనారాయణ, రాపల్లి రాంనారాయణ తదితరులున్నారు.

## సమస్యలపై సర్పంచ్ వినతి

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర్ రావుకు గ్రామ సర్పంచ్ వనం రామచందర్ రావు శనివారం వినతి అందజేశారు. సిం గరేణి నిర్వాసిత గ్రామమైన తమ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం జిఎంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడ్డూరి శ్రీకాంత్, వార్డు సభ్యులు మల్లారపు స్వామి, దుబాసి రంగయ్య, అడ్డూరి సురేష్, బొంగోని అవినాష్ తదితరులున్నారు.

# రోడ్డు ఆక్రమించి వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**-వేములవాడ ఏ.ఎస్.పి రుత్విక్ సాయి**

**-ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న వ్యాపారులకు హెచ్చరికలు**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

ట్రాఫిక్ రూల్స్, రోడ్డు నిబంధనల అమలులో భాగంగా వేములవాడ పట్టణంలో వేములవాడ ఏ.ఎస్.పి రుత్విక్ సాయి శనివారం ప్రధాన రహదారులను సందర్శించారు. ఈ సందర్భంగా బైపాస్ రోడ్డులో ఉన్న కూరగాయల మార్కెట్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు.బైపాస్ రోడ్డులో రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న కూరగాయల వ్యాపారులను గుర్తించిన ఏ.ఎస్.పి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రోడ్డు పక్కన మాత్రమే వ్యాపారం చేయాలని పలు సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగేలా రహదారులపై వ్యాపారాలు కొనసాగితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా



పాటించాలని, వ్యాపారులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో టౌన్ సిఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజెంగి నందయ్య**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజెంగి నందయ్య అన్నారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గా నియమితులైన గాజెంగి నందయ్య, స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి, మరియు ఆర్యవైశ్యులలో వార్డు సభ్యులు, సర్పంచ్ లుగా గెలుపొందిన వారికి శనివారం వైశ్య సంఘం నాయకులు ఎల్లంకి రమేష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని స్థానిక రెడ్డి సంఘ భవనంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించి సన్మాన కార్యక్రమ నిర్వహించారు.అనంతరం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పుల్లూరు సత్యనారాయణ మాట్లాడుతూ వైశ్యులలో పేదవర్గాల వారికి రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని వృద్ధాప్య పింఛన్లు పెన్షన్ లు సైతం ఇవ్వటం లేదని అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు అ్నదించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తామన్నారు. ఆర్యవైశ్యులు వ్యాపార రంగం లో రాణించారని రాజకీయ పరంగా కూడా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎం సి చైర్మన్ ముస్కు లింగారెడ్డి,జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు పుల్లూరి సత్యనారాయణ, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ కటకం భాస్కర్,అరవైశ్యులు పల్లెర్ల వీరేశం, చెట్ల సతీష్, కొత్త సత్తయ్య, పెద్ది సాంబయ్య,రేణిగుంట రాజేశం, చిటిమల సతీష్, అల్లంకి రాజు, శివ, శ్రీను, భూమయ్య, చెట్ల శ్రీను, పెంటయ్య, శివ, శీను, చిట్టిమల్ల హనుమాన్లు, గురువయ్య, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ కో ఏఈ గా సాయినాథ్

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురి మండలానికి ట్రాన్స్ కో నూతన ఏఈ గా కోల సాయినాథ్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఏఈ గా పనిచేసిన రవి నాయక్ ప్రమోషన్ పై ఇతర చోటుకు బదిలీ కాగా,కామారెడ్డిలో ఏఈ గా పనిచేసిన సాయినాథ్ బదిలీపై ధర్మపురి మండలానికి రావడంతో నూతన పదవి బాధ్యతలు స్వీకరించారు. తమ విధి నిర్వహణలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## పోచంపల్లిలో నట్టల నివారణ మందులు పంపిణీ..

మానకొండూర్, ప్రభాతవార్త,



మండల పరిధిలోని పోచంపల్లి గ్రామంలో గొర్రెలు , మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ అంబటి స్వామి, ఉప సర్పంచ్ కాల్వ శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత నట్టల నివారణ మందులను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల్, జంపరాజు, ఎర్రటి లక్ష్మయ్య, పశు శాఖ సిబ్బంది కిరణ్ , రైతులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామంలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గొర్రెల మేకల నట్టలనివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ పశుసంపద ఆరోగ్యంగా ఉంటేనే రైతులు, గొర్రెల పెంపకదారులకు మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. గొర్రెలు, మేకల్లో నట్టల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను నివారించేందుకు ఈ మందులు ఎంతో ఉపయోగకరమని పశు వైద్య అధికారులు తెలిపారు. రైతులు, పెంపకదారులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మంతెన రాజేందర్, పశు వైద్య సిబ్బంది జె.వి.ఓ. గంగా జమున, ఓ.యస్. రాజం, గ్రామంలోని గొర్రెలమేకల పెంపకదారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

మేడిపల్లి, ప్రభాతవార్త :





మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దోనకంటి ప్రమోద్ రావు తండ్రి దోనకంటి కృష్ణారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, పోరుమల్ల గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చొప్పరి రాజు తల్లి చొప్పరి రాజుగంగు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి వెం టగ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణ గౌడ్, ఏలేటి తిరుపతిరెడ్డి, మహమ్మద్ అజీముద్దీన్, చిట్యాల రాజేందర్,జలంధర్ గౌడ్,ముద్రకోళ్ల శ్యామ్,తాండ్ర మధు, సోమనపల్లి అరవింద్, భోప్పారపు రాములు, మూడపల్లి మల్లేష్, చొప్పరి నవీన్, బొమ్మెన నరేష్, బేతి రాజేందర్ తదితరులు ఉన్నారు.భీమారంలో.... భీమారం, ప్రభాతవార్త : భీమారం మండలంలోని ఈదుల లింగంపేట గ్రామానికి చెందిన బత్తుల వెంకమ్మ, యాటకర్ల రాజం, గోపు చిన్న భూమయ్య, బొబ్బల హనుమంతు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి మానసిక ధైర్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గజోజి చారి, అజిత్ రావు, నల్ల గంగారెడ్డి, సీనియర్ నాయకులు నెల్లూట్ల ప్రభాకర్, ఆది రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లోక జలపతి రెడ్డి, లింగంపేట గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ములుగు బ్యూరో ప్రభాతవార్త :

మానవత్వం పరిమళించిన వేళ జ్వాల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలికి వణుకుతున్న వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జ్వాల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శివాలయం రోడ్డు బండారుపల్లి రోడ్డులో పలువురు వృద్ధులకు, ఏ ఆధారం లేని అభాగ్యులకు, ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆరోగ్యాన్ని కాపాడటమే తమ లక్ష్యం అని స్వచ్ఛంద సంస్థ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్, గౌరవ సలహాదారులు కోలగట్ల నరేష్ రెడ్డి , సభ్యులు నరేష్,శ్రీనివాస్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# అద్యంతం రమణీయంగా సాగిన శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

⦿కన్నుల పండగ అయ్యప్ప జాతర

⦿అయ్యప్ప నామస్మరణలతో మార్మోగిన దేవాలయం

⦿వేలాదిమంది భక్తులకు మహా అన్నదాన ప్రసాదం

కోరుట్ల, ప్రభాతవార్త :







పట్టణంలోని అయ్యప్పగుట్టపై గల శ్రీ అయ్యప్ప స్వామి జ్ఞాన సరస్వతి మాత దేవాలయంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం ఆలయ అర్చకులు పాలెపు రాము శర్మ ఆధ్వర్యంలో అధ్యంతం రమణీయంగా సాగింది. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు అయ్యప్పస్వామి మూలవిరాట్కు, ఉత్సవమూర్తికి ఫల పంచామృతాభిషేకాలు చేపట్టారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు చేపట్టగా, ఆలయ మండపంలో గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తులకు చేపట్టిన ప్రత్యేక అలంకరణ చూపరులను ఆకట్టుకుంది. ముందుగా గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులకు వేలాది మంది భక్తుల సమక్షంలో పంచామృతాభిషేకాలు చేపట్టారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జు వ్వాడి నర్సింగరావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా ఆలయ పక్షాన ఘనంగా సన్మానిం చారు. పట్టణంలోని పలు దేవాలయాల పక్షాన అయ్యప్ప స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు తోరపాటున అందిస్తానని, ఆలయ ఆవరణలో నిర్వహించబోయే శివాలయ నిర్మాణానికి తన వంతు సహకారాలతో పాటు ప్రభుత్వ పక్షాన ఆర్థిక సాయం అందేందుకు కృషి చేస్తానన్నారు. భక్తుల నామస్మరణలతో అయ్యప్ప ఆలయమంతా మార్మోగింది. 50 వేల పైచిలుకు భక్తులు హాజరు కాగా ఆలయ పక్షాన భక్తులందరికీ మహా అన్నదాన ప్రసాదం చేపట్టారు. సాయంత్రం అయ్యప్ప స్వాములు అయ్యప్ప గుట్ట చుట్టూ పేటతుల్లి ఆడి, మహిసిని సంహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత అధ్యక్షుడు చిత్రాల నారాయణ ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాసులతో పాటు కార్యవర్గ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో సర్పంచ్‌లు ముందుండాలి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల ,ప్రభాతవార్త:





గ్రామాలలో గెలిచిన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, శనివారం కరీంనగర్ ఇందిరా భవన్ లో జరిగిన కార్యక్రమంలో మల్యాల మండలంలో ఇటీవల గెలిచిన సర్పంచ్ లను ఆయన సన్మానించారు, గ్రామాల అభివృద్ధి సంక్షేమంపై గ్రామపం చాయతీలకు ప్రభుత్వం సహ కరిస్తుందని, గెలిచిన సర్పం చులు ప్రజా సమస్యల పరి ష్కారం కోసం, పాటుపడి, గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిం చాలని సూచించారు. సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా శ్రీనివాస్ ఎన్నిక.... కాగా, మల్యాల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా నూకపల్లి సర్పంచ్ చెవుల మద్ది శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు, ఉపాధ్య క్షులుగా మరాఠీ సంధ్యారాణి , వకులాభరణం మోర్య, ప్రధాన కార్యదర్శిగా జంగిలి హను మంతు సహాయ కార్య దర్శిగా గుర్రం విజయ్, కోశాధికారిగా బలుమూరి పాపారావు కార్య వర్గ సభ్యులుగా ఇట్టి రెడ్డి శ్వేత, మెట్పల్లి లతా గ్యాదం కుమార్, పేదల కరుణ సంఖ్య అంజలి సంకుర్తి తిరుపతి నడిపి మల్లేశం లను ఎన్నుకున్నారు,నూతన ఫోరం సభ్యులను కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం అభినందించి సన్మానించారు.

# జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఆకస్మిక మృతి

## నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ శనివారం ఉదయం హఠాత్తుగా మృతి చెందారు ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకుల శ్రీనివాస్ నివాసాన్ని సందర్శించి అయన పార్థివ దేహానికి పూలతో నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ వైద్య మరియు ఆరోగ్య శాఖ రంగంలో అంకితభావంతో పనిచేస్తూ, బాధ్యతాయుత అధికారిగా మంచి గుర్తింపు పొందిన డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఆకస్మిక మరణం వైద్య మరియు ఆరోగ్య శాఖకు తీరని లోటుగా పేర్కొన్నారు. అలాగే జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.శనివారం ఉదయం ఈ విషాద వార్త వెలువడగానే వివిధ స్థాయి అధికారులు మరియు వైద్య విభాగం సిబ్బంది అధిక సంఖ్యలో ఆయన ఇంటికి చేరుకున్నారు. ఆయనతో కలిసి పనిచేసిన పలువురు అధికారులు భావోద్వేగానికి లోనయ్యారు, సేవాభావంతో మానవీయ విలువలతో విధులు నిర్వహించిన వ్యక్తిగా డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఎప్పటికీ గుర్తుండిపోతారని పలువురు అభిప్రాయపడ్డారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

◗ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీలో రాష్ట్రంలో పెద్దపల్లి ప్రత్యేక స్థానం

◗పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష  ్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గనికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 245 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు ..1,07,57,750/ విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పేద ప్రజల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఊరట కలుగుతుందని అన్నారు. పేదల కోసం కడుపునిండా భోజనం చెయ్యాలనే సదుద్దేశంతో స్వర్గీయ ఎన్టీఆర్ 2 రూపాయలకే రేషన్ బియ్యం పంపిణీ పథకం ప్రవేశపెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధనికులతో సమానంగా పేదలు సన్న బియ్యంతో భోజనం చెయ్యాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. అలాగే తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోనే తొలి సారి ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో కొన్ని బెడ్ షీట్ లను వినియోగించడం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ విధానం వల్ల ప్రతిరోజు శుభ్రమైన బెడ్ షీట్లను గుర్తించవచ్చన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని చెప్పారు. గత నెలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన వైద్య సేవలు చేయడం జరుగుతుంది. నవజాతి శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకునే వారికి అన్ని రకాల సౌకర్యాలను తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశామని ప్రజలందరూ స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులపై దృష్టి సారించి వాటిని అభివృద్ధి పరుస్తున్నారని ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు అలాగే గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ.12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్‌లను సన్మానించిన ప్రధానోపాధ్యాయులు



మర్రిగూడ డిసెంబర్ 27 ప్రభాతవా

ఇటీవల దామెర భీమనపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన జిల్లా అలివేలు, ఉపసర్పంచ్‌గా ఎన్నికైన యలగపల్లి లింగయ్య లను జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బిట్టు శ్రీనివాస్, ఉదావత్ లచ్చిరాం ఘనంగా సన్మానించారు. మధ్యాహ్న భోజన సమయంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాట్రావత్ ఫరంగి, గిరి వెంకటయ్య, సభావత్ వెంకట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామంలోని బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు సహకరించాలని, అలాగే పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లు విద్యాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## ఎలగలగూడెంలో సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్ పంపిణీ



మర్రిగూడ/మునుగోడు డిసెంబర్ 27 ప్రభాతవా

శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చొరవతో మంజూరైన రూ.60,000/ ముఖ్యమంత్రి సహాయ నిధి (దిలీశినీ) చెక్‌ను శుక్రవారం ఎలగలగూడెం గ్రామంలో సర్పంచ్ తీర్పారి నాగమణి ఆంజనేయులు చేతుల మీదుగా ˇ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు, బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అవసరమైన వారికి తక్షణ సహాయం అందేలా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలగలగూడెం గ్రామ ఉపసర్పంచ్ దాం మంజుల శ్రీశైలం, వార్డు సభ్యుడు దాం రామకృష్ణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీర్పారి ఆంజనేయులు, కొమ్ము మహేష్, దాం ఎట్టయ్య, తీర్పారి రాజు, తీర్పారి నాగరాజు, తీర్పారి శ్రీశైలం, తీర్పారి చింటూ, తీర్పారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారంగా మార్చకండి

**తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకండి**

**ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తల్లాడ సర్పంచ్ విజ్ఞప్తి**

తల్లాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

విద్యను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వ్యాపారంగా మార్చవద్దని తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తున్న తల్లిదండ్రులు పేదరికంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లోనే విద్యాబోధన బాగుంటుందని ఆలోచనతో ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తుండగా ఇదే అదునుగా భావించి కొంత మంది కొన్ని ప్రైవేట్ పాఠశాలలు దోపిడికి



పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫై ఉపాధ్యాయులే ఉన్న తమ పిల్లలు ప్రైవేట్ పాఠశాలలల్లోనే చదివితే ప్రయోజకులు అవుతారని, తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పిస్తుండగా కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తక్కువ జీతాలతో ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక యూనివర్సల్ పాఠశాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు 50 శాతం ఫీజు తిరిగి ఇవ్వడం



శుభపరిణామమని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వీరమోహన్‌రెడ్డి చేతులమీదుగా విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఆర్, టికె. ప్రసన్నన్, మేరీ సోఫియా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం యాజమాన్యం సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సన్మానించారు.

## నట్టలనివారణ మందుల పంపిణీ



భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామంలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గొర్రెల మేకల నట్టలనివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ పశుసంపద ఆరోగ్యంగా ఉంటేనే రైతులు, గొర్రెల పెంపకదారులకు మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. గొర్రెలు, మేకల్లో నట్టల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను నివారించేందుకు ఈ మందులు ఎంతో ఉపయోగకరమని పశు వైద్య అధికారులు తెలిపారు. రైతులు, పెంపకదారులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మంతెన రాజేందర్, పశు వైద్య సిబ్బంది జె.వి.ఓ. గంగా జమున, ఓ.యస్. రాజం, గ్రామంలోని గొర్రెలమేకల పెంపకదారులు పాల్గొన్నారు.

## సాయిబాబా భక్తులకు పొట్టేటి అన్నదానం

తల్లాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త



శ్రీ షిరిడి సాయిబాబా భక్తులకు తల్లాడ మాజీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొట్టేటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా, పెదవేగి మండలం, లక్ష్మీపురంకు చెందిన భక్తులు 1050 కిలోమీటర్లు షిరిడి సాయి పాదయాత్రకు శ్రీకారం చుట్టి, పాదయాత్రగా వస్తున్న భక్తులకు పొట్టేటి జనార్ధన్‌రెడ్డి దంపతులు కూడా రోడ్డు పక్కనే సాయిభక్తులకు అన్నదానం కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పలువురు వారికి స్వాగతం పలికారు. 45 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుందని భక్తులు తెలిపారు.

## యూరియా అమ్మకాలు, కొనుగోళ్ళు పూర్తిగా యూరియా యాప్ ద్వారా మాత్రమే నిర్వహించాలి

తల్లాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త



తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆదేశాల మేరకు యూరియా అమ్మకాలు, కొనుగోళ్ళు పూర్తిగా యూరియా యాప్ ద్వారా మాత్రమే నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి యండి. తాజుద్దీన్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. యూరియా కొనాలనుకున్న రైతులు ఈ నెల 29 నుండి ఫెర్టిలైజర్ (యూరియా) యాప్ ద్వారా ముందస్తుగా యూరియా బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. యాప్ ద్వారా బుక్ చేసిన రైతులకే యూరియా సరఫరా చేయాలని అన్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించి సహకరించాలని ఏఓ కోరారు.

## పలువురి పై దాడి కేసు నమోదు..

ప్రభాతవార్త ఖమ్మం రూరల్.

దాడి కేసులో పలువురి పై రూరల్ పోలీసుల కేసు నమోదు చేశారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కూసుమంచి మండల కేంద్రానికి చెందిన మహ్మద్ ఎర్షాద్ అబ్బద్ అహ్మద్ కుటుంబ సభ్యులు ఈ నెల 24 రాత్రి రూరల్ మండలం బైపాస్ నందు గల రామ్లీలా ఫంక్షన్హాల్లో ఓ వివాహ వేడుకకు వచ్చారు. ఈ ఫంక్షన్లో పాత కక్షలను మనస్సులో పెట్టుకుని బంధువులైన ఆసియా, సుమయ, మహ్మద్ నజీర్ అహ్మద్ , అజ్రా, ఫర్హానాలు , రుబీనా , నేహాల్లు కసిలి , ఎర్షాద్ అహ్మద్ తో పాటుగా వాళ్ల అక్కల పై దాడి చేసి గాయపరచడంతో కాకుండా చంపుతామని బెదిరించారు . ఈ ఘటనలో గాయపడ్డ మహ్మద్ ఎర్షాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారించిన పోలీసులు పై వ్యక్తులకు దాడి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు రూరల్ సీఐ ముష్కరాజు తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

మేడిపల్లి, ప్రభాతవార్త :

మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దోనకంటి ప్రమోద్ రావు తండ్రి దోనకంటి కృష్ణారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, పోరుమల్ల గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చొప్పరి రాజు తల్లి చొప్పరి రాజుగంగు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి వెం టగ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణ గౌడ్, ఏలేటి తిరుపతిరెడ్డి, మహమ్మద్ అజీముద్దీన్, చిట్యాల రాజేందర్, జలంధర్ గౌడ్, ముద్రకోళ్ల శ్యామ్, తాండ్ర మధు, సోమనపల్లి అరవింద్, భోప్పారపు రాములు, మూడపల్లి మల్లేష్, చొప్పరి





నవీన్, బొమ్మెన సరేష్, బేతి రాజేందర్ తదితరులు ఉన్నారు.భీమారంలో.... భీమారం, ప్రభాతవార్త : భీమారం మండలంలోని ఈదుల లింగంపేట గ్రామానికి చెందిన బత్తుల వెంకమ్మ, యాటకర్ల రాజం, గోపు చిన్న భూమయ్య, బొబ్బల హనుమంతు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి మానసిక ధైర్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గజోజి చారి, అజిత్ రావు, నల్ల గంగారెడ్డి, సీనియర్ నాయకులు నెల్లూట్ల ప్రభాకర్, ఆది రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లోక జలపతి రెడ్డి, లింగంపేట గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.